16 పేజీలు అణా: సం॥ చందా రు 4: R. No. M. 3152.

# జమీన్ రైతు

పల్లెటూళ్లకు వార్తల నందిచ్చే జాతీయ వార పత్రిక.

—సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 29—3—40. | సంచిక 13

# సామ్యవాదమే శరణ్యము

## భారత జాతీయ పోరాటంలో కర్షక కార్మికులు పాల్గొనాలి.

### పళాసా అఖిలభారత రైతు మహాసభలో శ్రీ రాహుల్ సాంకృతాయిన్‌గారి అధ్యక్షోపన్యాసం.

" రైతులమీద బ్రతికే వర్గాలు అంతరించిపోయి సామ్యవాద పద్ధతి నెలకొన్నప్పుడు పరిశ్రమలు అభివృద్ధిచెంది వ్యవసాయానికి అవసరమగు కొత్త యంత్రాలు తయారు చేయడానికి వీలుంటుంది. కాంగ్రెస్ నడిపిన పోరాటాలలో కర్షక కార్మిక ప్రయోజనాలే ప్రధానమని ఎప్పుడూ ప్రకటించలేదు. స్వాతంత్ర్యసమరం రైతుక్షేమానికే జరగాలి. గతకాలంలో ప్రపంచం అంతటా జరిగిన విప్లవాలకు రైతాంగమే వెన్నముకగా నిల్చింది. కాంగ్రెసు తమ రక్తమాంసాలతో ఇంతబలమైనదానిని చేసినవారు కర్షక కార్మికులే. ఇంకా యీ సంస్థకు ప్రజాస్వామిక గుణాలు యిచ్చి ప్రాణప్రతిష్ఠ చేయడానికి పాటుపడవలసియున్నది. "

[ఉత్తర విశాఖజిల్లా పళాసా గ్రామంలో యీ నెల 23 తేదినుండి 27 వరకు జరిగిన అఖిలభారత రైతుమహాసభకు అధ్యక్షుడుగ ఎన్నుకొనబడిన శ్రీ రాహుల్ సాంకృతాయిన్‌గారు 15 తేదీన అలహాబాదులో దేశరక్షణచట్టం క్రింద అరెస్టుచేయబడి జైలులోనున్నారు. వీరి అధ్యక్షోపన్యాసం 25 వ మహాసభలో చదవబడింది.]

### వ్యవసాయిక సమస్య.

మనదేశం సమస్యలన్నింటిలో రైతుసమస్య మిక్కిలి క్లిష్టమైనది. ఇండియా జనసంఖ్యలో ముప్పావువంతు రైతులే. దేశం మొత్తంసంపదలో నూటికి 80 వంతులు రైతులే ఉత్పత్తి చేస్తున్నారు. అయినా ఈనాడు వ్యవసాయ తరగతులకు చెందిన లక్షలకొలది స్త్రీ పురుషులు దుర్భర దారిద్ర్యంలో మునిగిఉన్నారు. భూమి చాలక పోవడం ఉన్నభూమిలో ప్రజలు కిక్కిరిసి ఉండడం, వ్యవసాయ పద్ధతులలో అభివృద్ధిలేకపోవడం ఇవి రైతుల కేసులలో ఎల్లప్పుడూ కనిపిస్తా ఉంటాయి.

ఈనాడు మనఆర్థిక సాంఘిక వ్యవస్థలను జాగ్రత్తగా పరిశీలిస్తే, భారతీయ వ్యవసాయం క్షీణించి రైతులు దుర్భర దారిద్ర్యములో మునగడానికి కారణం ఈ దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదం స్థాపించిన ఆర్థిక సాంఘిక వ్యవస్థల శాఖోపశాఖలేఅని తెలుస్తుంది.

ఇండియాను బ్రిటను గెలవడంవల్ల ప్రాచీనమైన సాంఘిక సువ్యవస్థలో గొప్ప మార్పులు ప్రబలినవి. బ్రిటిషు పెట్టుబడిదారీ వర్తకులు విడుదల చేసిన కొత్త ఆర్థికశక్తులవల్ల చిరకాలంనుండీ వస్తూన్న గ్రామ వ్యవస్థలు జీర్ణమయిపోయినవి. గ్రామాలకు రైళ్లుపడగానే ఏగ్రామానికాగ్రామం పరిపోయే వస్తువులు తయారుచేసుకోవడం పోయి విదేశీ సరుకుల పరిసవచ్చి పడింది. ఇందువల్ల కుటీర పరిశ్రమలు నశించినవి. ముడి సరుకులు అపారంగా విదేశాలకు ఎగుమతి అయిపోతూ వచ్చినవి.

ఇండియాపై తమ అధికారం స్థిరంగా ఉంచుకోవడానికి బ్రిటిష్ పరిపాలకవర్గాలు భూమిశిస్తు పద్ధతులను మార్చివేశారు. బుద్ధిపూర్వకంగా భూస్వామ్య వర్గాలను ప్రోత్సాహం చేశారు. జమీందారీ పద్ధతి విస్తరణ నిజంగా మనదేశ చరిత్రలో ముఖ్యంగా బ్రిటిష్‌యుగంలో ఒక అంధకార భూయిష్టమైన అధ్యాయంగా ఉంటుంది.

19-వ శతాబ్దంలో భూమి శిస్తును అత్యాశ్చర్యకరంగా హెచ్చించివేశారు. ఒకొక్కప్పుడు రైతుపండించిన దానిలో 100 కి 75 వంతులు ఏదోఒక పేరున తీసుకున్నారు.

ఇన్ని కారణాలవల్ల భారతీయ రైతాంగం క్రమంగా క్షీణించిపోయింది. సామ్రాజ్యవాదపు ఒత్తిడిని ముఖ్యంగా మనదేశపు రైతులే భరించారు. క్రిందటి శతాబ్దం అంతమయ్యేసరికి కాటకాలుపుట్టి లక్షలకొలది రైతులకు ధన ప్రాణహాని కలిగించాయి. గత్యంతరంలేక ఒక్కొక్కచోట రైతులు ఋణదాతల మీదను, వర్తకుల మీదను, భూస్వాములమీదను, నిరంకుశ ప్రభుత్వంమీదను తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాట్లను కఠినంగా అణగద్రొక్కినట్లు వేరే చెప్పనక్కరలేదు.

కాటకాలవల్ల ఒక విషయం మాత్రం స్పష్టమయింది. రైతులు దివాలాతీసి బ్రిటిష్ సరకులకు గిరాకీపోయింది. అందువల్ల కలవర పాటుతో బ్రిటిష్ పరిపాలక వర్గాలు వ్యవసాయాన్ని మళ్లీ లేవనెత్తవలసి వుందని గుర్తించారు. అందుకే కొన్ని చట్టాలు, రైతురక్షణ చట్టాలు, మున్నగునవిచేసి నీటిపారుదలకు సౌకర్యాలు కల్పించి, సహకార సంఘాలతో ఋణాలు యిప్పించడానికి కూడా కొన్ని ఏర్పాట్లు జరిగినవి. ఇన్ని చేసినా ప్రధాన కారణాలు తొలగనందున యిండియా బ్రిటనుల మధ్య ఆర్థిక సంబంధం బాగుపడడం లేదు. వ్యవసాయదారుల పరిస్థితి హీనంగానే వుండిపోయింది. ఈపటాలన్నీ వున్నప్పటికీకూడా కిందటిసారి ప్రపంచపు వర్తక మాంద్యంలో పంటసరకుల ధర 100 కి 50 దాకా తగ్గిపోయింది.

కాబట్టి ఇండియాలో రైతుసమస్య గత 200 సంవత్సరాలనుండి బ్రిటిష్ సామ్రాజ్యం అవలంబించిన ఆర్థిక వ్యవస్థకు ఫలితం అని స్పష్టమవుతున్నది. బ్రిటిష్ సరుకులకు యిండియా మంచి మార్కెట్టుగా వుండడానికి, బ్రిటిష్ పరిశ్రమలకు ధారాళంగా ముడిసరుకులు సప్లయి కావడానికి ఈ కఠోర పరిస్థితులను ఇలాగే వుంచవలసి వచ్చింది. నేడ్యంలో పాతపద్ధతులనే నిలిపి వ్యవసాయ సంపదను కొల్లగొట్టటానికి మాత్రం ఆధునిక పద్ధతులు అవలంబించారు.

ఈనాడు ఇండియాలో కనబడుతూన్న వ్యవసాయ ఆర్థికవ్యవస్థ ఎట్టిదో పరిశీలిద్దాము.

దేశంలోని వ్యవసాయ పద్ధతులలో ప్రధానమైనది భూమికి రెండవరు హక్కుదారులనే విన్యాసం. ఇందులో ఈదిగువ రకాలు కనబడతాయి.

1. చిన్న చిన్న జమీందారీ ఎస్టేటులు; పెద్ద జమీందారీలు.

2. సర్కారువారి ఆధీనంలో ఉన్న భూములు.

3. రైతుల అధికారంలో ఉన్న భూములు.

4. ప్లాంటేషన్లు (టీ కాఫీ రబ్బరు మున్నగు తోటలు)

ఈ నాలిగింటిలో జమీందారీ ఎస్టేట్లు దేశం అంతటా ఉన్నవి. రైతులలో అధిక సంఖ్యాకులు ఈజమీందార్ల కిందనే ఉన్నారు.

సర్కారు యాజమాన్యంలో నూటికి 30 వంతుల భూమివుంది దీనిలో సర్కారువారే జమీందారులవలె పనిచేస్తారు.

రైతుల అధికారంలో ఉన్న భూములు బొంబాయి, మద్రాసు, పంజాబు మున్నగు రాష్ట్రాలలో ఉన్నవి. అయితే ఈభూములను రైతుల మధ్య సరిగా పంపకం జరుపలేదు.

తరువాయి 3.వ పేజీలో—

## మొదటిపేజీ కొరవ.

ప్లాంటేషన్లు ప్రధానంగా అస్సాము రాష్ట్రంలో ఉన్నవి. బెంగాలులోను, దక్షిణ ఇండియాలోను అక్కడక్కడ కలవు. వీటిలో చాలా వరకు విదేశీవ్యక్తుల ఆధీనంలోను కంపెనీల ఆధీనం లోను కంపెనీల ఆధీనంలోను ఉన్నవి.

ప్రస్తుతపు భూస్వామి పద్ధతివల్ల లక్షల కొలది పాటకపు రైతులు భూమిలేనివారవుతున్నారు. ఇండియాలో ఈనాడు భూములేని రైతుల సంఖ్య 4 కోట్లకుపైగా ఉంటుంది.

## భూమిపై ప్రజల ఒత్తిడి.

ఇంకొక ప్రధాన లక్షణం భూమిపై ప్రజల ఒత్తిడి. అనగా తక్కువ భూమిలో ఎక్కువ ప్రజలు జీవిస్తున్నారు. 1850 లో ఈ దేశపు మొత్తం జనసంఖ్య 150 మిల్లియన్లు; 1891 లో 302 మిల్లియన్లు; 1931 లో 350 మిల్లియన్లు. ఈదినం సుమారు 400 మిల్లియన్ల మంది ప్రజలు ఈదేశంలో ఉంటారు. వీరిలో 300 మిల్లియన్ల మందికి వ్యవసాయమే ఆధారం. కాని వీరికి సగటునలభించే భూమి తక్కువ. ఇంగ్లాండు, స్వీడన్, బల్గేరియా దేశాలలో ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేసేవారితో పోలిస్తే మన రైతుల అధమస్థితి బోధపడుతుంది.

## పన్నుల ఆధిక్యం.

మిగిలిన దేశాలకంటె ఇండియాలో ఎకరానికి సగటుపంట ఎంత తక్కువో ఈదిగువపట్టిక వల్ల తెలియగలదు.

బియ్యం: ఈజిప్టులో 1 ఎకరానికి 3359 పౌన్లు, జపానులో 2737 పౌన్లు, ఇటలీలో 4601 పౌన్లు, ఇండియాలో మాత్రం 1653 పౌన్లు.

గోధుమ: ఇటలీలో ఎకరానికి 1241 పౌన్లు, జపానులో 1508 పౌన్లు, ఈజిప్టులో 1688పౌన్లు, ఇంగ్లండులో 1812 పౌన్లు, ఇండియాలోమాత్రం 652 పౌన్లు.

ఇండియాలో మనిషికి ఏడాదికి సగటు ఆదాయం 75 రూపాయలు, జపానులో 271 రూపాయలు, ఫ్రాన్సులో 636 రూపాయలు, అమెరికాలో 2058 రూపాయలు.

బ్రిటిష్ పరిపాలనలోనే భూమిపన్ను విస్తారంగా హెచ్చినట్లు అప్పుడే నిర్ధారిత మయింది. పూర్వం ఇండియాలో మనుధర్మ శాస్త్రప్రకారం భూమిశిస్తు మొత్తంపంటలో 8 నుండి 16 వంతులదాకా తీసుకునేవారు. కాని బ్రిటిషు పరిపాలనలో ఈ పన్ను నాటికి 50 వంతులు, ఒక్కొక్కప్పుడు 75 వంతులుగూడా అయింది. కాని తక్కువ ఆదాయంగల రైతులకు పన్ను మినహాయింపు లేదు, పట్టణాలలో ఆదాయపు పన్నుల విషయమై కొంత కనీసాదాయానికి ఎక్కువ రాబడి వచ్చేవారికే పన్నులు వేస్తారు. రైతులకు అట్టి సౌకర్యంలేదు.

ఈరేట్లు నిర్ణయించడంలో ఒక పద్ధతి అని లేదు. బర్మా వ్యవసాయ విచారణ సంఘంవారు చేసిన ఈదిగువ సిఫారసు ప్రకారం చూస్తే ఇప్పటిపన్నులు ఎంత అన్యాయమైనవో తెలుస్తుంది. ఆకమిటీ ఇలా తెలియజేసింది, "పంటపై న్యాయమైనపన్ను ఏదనగా వ్యవసాయానికి రైతు పెట్టుబడి, శాయా తన కుటుంబం సామాన్యమైన సుఖ సంసారం చేసేందుకు డబ్బుపోగా పంట నుండి వచ్చే మిగిలిన డబ్బుమాత్రమే. ఇంతేకాక సంఘజీవనానికి పోగా కొంత మిగుల్చుకొనే హక్కు కూడా వీరికి వుండాలంటాము.

1938 లో కాంగ్రెసు వారు నియమించిన మహారాష్ట్ర రైతువిచారణ సంఘంవారు యిండియాలో పంట పెట్టుబడికి నాటికి 50 వంతుల వ్యయం అవుతుందని అంచనావేశారు.

## జమీందారీ పద్ధతి.

ప్రాచీనకాలములో ఎవరు భూమిని దున్నితే వారికే దానిహక్కుదార్లని ఎప్పుడూ భావించబడింది. మొఘల్ ప్రభువుల కాలంలో కూడా భూమిమీద మధ్యవారికి హక్కున్నట్టు అంగీకరించడంలేదు. బ్రిటీషు అధికారులే జమీందారీ పద్ధతిని సృష్టించి ప్రోత్సహం చేశారు. తమ అధికారం నిలబెట్టుకోడానికి వీరిని ఆధారంగా చేసుకున్నారు. 1793 లో బెంగాలురాష్ట్రంలో పెర్మనెంటు సెటిల్మెంటు జరిగింది. చిరకాలం నుండి రైతులకు వస్తున్న హక్కులుపోయి అవి జమీందార్లకు సంక్రమించినవి. జమీందారీ సెటిల్మెంటు వల్ల రైతులకు అన్యాయం జరిగిందని 1800 లో ఈస్టిండియా కంపెనీ బోర్డు డైరెక్టర్లు వ్రాశారు.

అప్పటినుండి రైతులకు జమీందార్లకు మధ్య ఎన్నోదావాలు పుట్టినవి. చట్టవిరుద్ధంగా రైతుల నుండి జమీందార్లు ధనం వసూలు చేశారనడానికి ఎన్నో ఋజువులున్నవి. గవర్నమెంటువారి రికార్డులనుండి కొన్నింటిని మాత్రం ఈదిగువ ఉదహరిస్తూన్నాను.

1769 లో నియమించబడిన సూపర్వైజర్లకు ఆజ్ఞలు ఇస్తూ బెంగాలు ప్రభుత్వం ఈవిధంగా వ్రాసింది.

"పాటుపడి పనిచేసే రైతులనుండి జమీందారు సరిగా రావలసిన పన్నుకంటె ఎక్కువ రాబట్టుతూ ఉంటాడనే సత్యం దాచవక్కరలేదు. జమీందారు ఇంట్లో పెళ్లిఅయినా, శిశువు పుట్టినా, బిరుదులు వచ్చినా, విందులు జరిగినా, జమీందారు తప్పను జరిమానా విధించబడినా ఆడబ్బు అంతా రైతే ఇచ్చుకోవాలి.

1920_21 లో రైతులమీద భూస్వాములు నడిపిన చట్టవిరుద్ధ చర్యలు వివరిస్తూ మెమెన్సింగ్ కలెక్టరు "రైతు అబ్వాబులద్వారా సగటున 4 లేక 8 అణాలుఎక్కువ చెల్లిస్తూఉంటా" డని వ్రాశాడు.

1927_28 లో ఇతడే "అబ్వాబులు పూర్వం నుండీ వస్తున్నవి కాబట్టి వీటిమీద చర్యతీసుకోవడానికి అవకాశం ఏదీ లేకపోయిందని వ్రాశాడు.

ఈనాటికిగూడ బీహారు బెంగాలులలో జమీందార్లు వసూలుచేసే చట్టవిరుద్ధమైన డబ్బు చాలాఉంటుంది. ఈవసూళ్ల పేరులు దస్తూరి, సెహీం, జాట్ దారీ, గ్రామఖర్చు, మాంగన్, పర్బానీ, వరిర్, సాహిబ్ నజర్, భిక్షామాత్రావాహతియావా మొదలైనవి.

ఈ విధంగా డబ్బు గుంజుకోవడం ఒక బెంగాలు బీహారులలోనే కాదు జమీందారీ పద్ధతి ఎన్నిచోట వుంటే అన్నిచోట్లా వున్నది. ఒక్క రైతులనుండి మాత్రమేకాక, గ్రామంలోని ఇతర పాటకపు జనంనుండికూడా డబ్బు గుంజుతూనే ఉంటారు.

జమీందారీ పద్ధతి విస్తరించడంతో ఈ దురాచారాలు దేశమంతటా వ్యాపించినవి. రైతువారీపద్ధతి అనుసరించేచోటకూడా జమీందారీల లోవున్న దురాచారాలు అభివృద్ధిపొందినవి. ఈ విధంగా బెంగాలులోని జమీందారులు, బీహారులోని తాలూకాదారులు జరిపిన దురంతాలే గుజరాత్ లోని భాగదారులూ, కొంకణ్ లోని ఖోట్ లు, మధ్యరాష్ట్రాలలోని మల్గుజార్ లు సరహద్దులోని మాలిక్ లు, పంజాబులోని జాగీరుదారులు, కేరళంలోని జన్మీలు, బొంబాయి మద్రాసులలోని, మిరాసీదారులు ఇనాందారులు జరుపుతూవచ్చారు.

జమీందారీ పద్ధతి ఎంత భారమైనదో చూడాలంటే ఒక ఉదాహరణం. 1934_35 లో జమీందారులు గవర్నమెంటుకు చెల్లించవలసిన మొత్తం 30942520రూపాయలు. అదేఏడుజమీందారులకు రైతులనుండి వసూళ్లు 168337893 రూపాయలు.

కాబట్టి పెర్మనెంటు సెటిల్ మెంటు ప్రకారం జమీందారులు సర్కారుకు ఇచ్చుకోవలసిన భూమిపన్ను మారడంలేదు. కాని జమీందారులు అదనంగా వేసిన పన్నులు విపరీతంగా హెచ్చినవి.

ఇండియాలో బ్రిటిష్ వారు విధించిన పద్ధతులు ధనసంగ్రహణకే అని కార్ల్ మార్క్సు 1853 లో "ఇండియాబిల్లు" మీద న్యూయార్క్ డెయిలీ ట్రిబ్యూన్ లో వ్రాశాడు.

## రైతుల ఋణగ్రస్తత.

పన్నులభారం, భూమి చాలకపోవడం. ఏవిధంగా రైతులను కుంగదీస్తున్నవో చూశాము. 5 గురు మనుష్యులున్న ఒక కుటుంబం పంట పండించుతూ సామాన్యంగా బతకాలంటే 10 ఎకరాల భూమికావాలి. ఇది చాలనందువల్లనే రైతులు ఋణదాతల వద్దకు పోవలసివున్నది. రైతుల ఋణభారం ఎంత తీవ్రంగా ఉందో ఈదిగువ అంకెలవల్ల తెలియగలదు.

పంజాబులో 1921 లో రైతుల మొత్తం ఋణం 90 కోట్లరూపాయలు. ఈమొత్తం 1920 లో 135 కోట్లకు హెచ్చింది. ఈమధ్యకాలంలో సరకులధర సగానికిసగం పడిపోయినందువల్ల ఈ అప్పు నిజంగా 270 కోట్లు అనవచ్చును. అలాగే మద్రాసుకూడా 1901_02లో 6 కోట్ల 67 లక్షలు 1914 లో 14 కోట్ల 78 లక్షలు; 1928 లో 20 కోట్లు. బ్రిటిషు పరిపాలనలో రైతులఋణం విపరీతంగా హెచ్చించడానికి సందేహం లేదు. బ్రిటిష్ ఇండియా మొత్తంమీద రైతుల ఋణం 1800 కోట్ల రూపాయలకు తక్కువ వుండదని అంచనా వేస్తున్నారు.

రైతులు సామాన్యంగా జీవించడానికే గాక పంటల పెట్టుబడికూడా, అనగా గింజలు, పశువులు, నాగళ్లు మొదలైనవి కొనడానికి ఎక్కువ వడ్డీకి అప్పుచేయవలసి వస్తున్నది. ఈ వడ్డీరేటు నాటికి 12 నుండి 300 దాకావుంటుంది. ఇంకా ఎక్కువడబ్బు గుంజుకోవడానికి తప్పు లెక్కలు వెయ్యడం రసీదులు సృష్టించడం మొదలైన పనులు జరుగుతూవుంటాయి.

ప్రతిరాష్ట్రం లోను భూములు ఋణదాతలకు సంక్రమించిపోతున్నటు స్పష్టంగా కనబడుచున్నది. గతించిన 150 ఏండ్లలో లక్షలకొలది వ్యవసాయ దారులు కోలుపోయారు. సేద్యం చెయ్యదగిన భూమిలో సగానికి సగం రైతుల నుండి ఋణదాతలకు చేతులు మారింది.

## పంటల అమ్మకం.

పెట్టుబడిదారీ పద్ధతివల్ల పంట దినుసుల అమ్మకానికి నడిమివారు బయలుదేరారు. వీరు రైతుకు న్యాయంగా రావలసిన డబ్బు అందకుండా రైతు అవసరంకొద్ది అతడు తక్కువకు అమ్ముతున్నప్పుడు కొనివేస్తున్నారు. నిస్సహాయుడైన రైతు తన పంటను అమ్మడానికి వర్తకుని మీదనే ఆధారపడవలసి వస్తున్నది.

## వ్యవసాయ కూలీలు.

యిండియాలోని రైతులందరిలో సుమారు 3_వ వంతు మందికి తమది అని చెప్పుకోదగ్గ భూమిలేదు. మొదటిలో వీరికి చిన్నచిన్న భూములు ఉండేవి. తర్వాత దుర్భర ఆర్థిక పరిస్థితులవల్ల ఆభూములు ఇతరులకు పోతూవచ్చినవి. రైతులందరిలో మిక్కిలి బాధలు పొందుతున్నది వీరే. భూములులేని కూలీలసంఖ్య ఇటీవలమిక్కిలి హెచ్చింది. 1921 లో వెయ్యిమంది రైతులకు 291 మంది కూలీలు ఉండేవారు. కాని 1931 వరకు వీరి సంఖ్య 407 కు హెచ్చినది. బహుశా ఇప్పటికి మరీ హెచ్చివుండాలి. క్రమక్రమంగా రైతులను భూమినుండి ఏలా వెళ్లగొట్టి వేస్తున్నారో దీనివల్ల కనబడుతుంది.

అయితే భూములులేని ఈరైతులు సేద్యం చెయ్యడానికి ఎన్నో బంజరు భూములున్నాయి, కాని అవి ఇతరుల హక్కులోనివి. ఈక్రింది పట్టిక నుబట్టి మొత్తం సాగుభూమిలో సేద్యంలేని ప్రాంతాలు ఎన్ని వున్నాయో తెలియగలవు. [1936_37 సర్వే లెక్కల ప్రకారము] 100 కి మద్రాసు 13.4 బొంబాయి 1.8 సింధు 19.0 బెంగాలు 11.3 యు. పి. 13.9 పంజాబు 21.6 బీహారు 11.6 ఒరిస్సా 17.5 సి. పి. బీరారు 23.2 అస్సాము 43.2 సరిహద్దురాష్ట్రం 31.1 అజ్మీర్-మార్వార్ 16.6 కూర్గు 1.1 ఢిల్లీ 16.3.

## సాగుబడి పద్ధతులు-

శతాబ్దాల క్రితం ఏ పద్ధతులలో ఇప్పుడూ అదే కావుననే ఇండియాలో పంట మిగిలిన ప్రపంచంలో కంటె తక్కువ.

పాతపరిస్థితులనే నిలబెట్టటంలో బ్రిటిషు సామ్రాజ్యవాదానికి ప్రయోజనం ఉన్నది. జమీందారులు చేతిలో అధికారాలు ఉన్నవి. కాబట్టి రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించలేక పోతున్నారు. అయినా అందుకు తగ్గడబ్బు వారికి లేదు. డబ్బున్న జమీందారులైనా, వేలకొలది తిండిలేని కూలీలు చవకగా వస్తున్నప్పుడు డబ్బు పెట్టి ఆధునిక పద్ధతులు అమలుచెయ్యవలసిన అవసరం ఉండదు.

రైతులకు మార్పు అనిష్టంకావుననే కొత్త పద్ధతులు రాలేకపోవడం తప్పు. తగిన సాయశక్త్యం ఉండి తమకు ప్రయోజనకరమైన ఫలితాలు చూపిస్తే మార్పులకు వారు సిద్ధమే. ఒక ఉదాహరణ చూడండి, పంచదార ఫ్యాక్టరీలకు గిరాకీ హెచ్చినప్పుడు యు. పి. లోని రైతులు మిగిలినవన్నీ మాని చెరుకుపంటకే పూనుకొన్నారు. ఇప్పుడు ఎన్నోరకాల విదేశీ చెరుకుగడలు పండిస్తున్నారు. అసలు సంగతేమంటే కొత్త పద్ధతులు అవలంబించగల ధనం రైతులకులేదు.

## కర్షకుని తిరుగుబాటు.

ఇలా పీడింపబడుతూన్న రైతు చేతులుకట్టుకొని ఉండిపోలేదు. పరిస్థితులు భరింపరానివయి పోయినప్పుడు తిరగబడుతూ వచ్చాడు. 19_వ శతాబ్దంలో జరిగిన కొన్ని తిరుగుబాట్లను గురించి ఇప్పుడు ముచ్చటిస్తాను.

వ్యవసాయ వ్యవస్థలోనికి పెట్టుబడి పద్ధతులు తెచ్చి రైతులను జమీందార్లు మున్నగువారు పీడించినప్పుడు 19_వ శతాబ్దం మొదటి మూడు దశాబ్దాలలో కొన్ని తిరుగుబాట్లు జరిగినవి. ఇవి తగిన కట్టుదిట్టాలతో జరగలేదు.

1857 లోని సిపాయీల కలహానికి వెనుక రైతుల అశాంతి లేకపోలేదు. అయితే తిరుగుబాటు నడిపినవారు సంస్థానాధీశులు. వీరు రైతుల వర్గవాంఛలను సరిగా ముందుకు పెట్టలేకపోయారు.

రైతులు స్వయంగా తిరగబడడం మొట్టమొదటిసారి నీలిమందు కొట్లాటల సందర్భం. ఇంగ్లీషు ప్లాంటర్లు మిగిలిన పంటలన్నీ మాని నీలిమందుమాత్రమే పండించ బోయినప్పుడు యీ కొట్లాటలు జరిగినవి. 1880_వ సంవత్సరపు నీలిమందు కమిషనుకూడా రైతుల ఆరోపణలు కేవలం నిరాధారం కావని తెలిపింది. అయితే యీ తిరుగుబాట్లను కఠినంగా అణగద్రొక్కారు.

కొరవ 15_వ పేజీలో—

# అఖిల భారత రైతుమహాసభ సందేశం

---- * ----

## ధరలు తగ్గుటకు తీవ్ర ఆందోళన చేయాలి.

5-వ అఖిల భారత రైతుమహాసభ విశాఖపట్నంజిల్లా పలాసాగ్రామంలో జిల్లాబోర్డువారి రహదారి బంగళాలో జరిగింది.

### డెలిగేట్లు.

ఆంధ్ర, తమిళ, కేరళ, కర్నాటక, సింధు, పంజాబు, యు. పి. బెంగాలు, బీహారు, సి. పి. మొదలగు రాష్ట్రాలనుండి సుమారు నాలుగైదు వందలమంది ప్రతినిధులు, నాయకులు వచ్చారు. వీరిలో సామ్యవాదులు, సాంఘికవాదులు, కార్మిక కర్షకసోదరులు, ఫార్వర్డుబ్లాకు వారున్నారు. అఖిలభారత కిసాన్‌సంఘ కార్యదర్శి శ్రీస్వామి సహజానందసరస్వతి, ఇందులాల్ యాజ్ఞిక్, జెబుఖారిగారలు తే 23 దిన రాగా బ్రహ్మాండమగు ఉత్సవంతో స్టేషనునుండి కాశీబుగ్గ రహదారి బంగళావరకు తీసుకొనివెళ్లిరి.

### వలంటీయర్లు.

సుశిక్షితులగు వాలంటీయరులు శ్రీ దుక్కా సూర్యనారాయణరెడ్డిగారి నాయకత్వం క్రింద తయారైనారు. టెక్కలి, మందసా, బారువ, పేట, పర్లాకిమిడి, విజయనగరం, నందిగాం, టెక్కలి, జలంత్ర మొదలగు ఎస్టేటురైతులు విశేషంగా మహాసభ ఏర్పాట్లకు తోడ్పడ్డారు.

### గాలివాన.

తే 23 దీ హఠాత్తుగా గాలివానవచ్చి కిసాన్ సభలకు వేసిన శాలలు, పాకలు చాలావరకు పడిపోయినాయి. కొన్ని చెట్లు కూలిపోయినాయి. ఒకగ్రామస్థుడు తనయింట్లో కూర్చొనివుండగా గోడకూలి మీదపడి బలమైన గాయాలు తగిలినాయి. పాకలు మరల వేసుకొనవలసి వచ్చెను. వర్షభయమువలన ఒక్కొక్కరోజు గడుచుట ఒక్కొక్క గండంగావుండెను. కాని రైతుసేవకుల నాయకుల వుత్సాహం తగ్గలేదు.

### సభా విశేషాలు.

తే 25 ది అఖిలభారత కిసాన్‌సభ్యులు ఉపాధ్యక్షులు ఆచార్యరంగా గారధ్యక్షతన సమావేశమైరి.

కార్యదర్శి స్వామీ సహజానందసరస్వతిగారు గత సంవత్సర నివేదికను వివరించుచు కనీసం 12 లక్షలమంది సభ్యులైనా రైతుసంఘాల్లో చేరవలెనని తెలిపిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పుచ్చల శ్యామసుందరరావుగారు తన వుపన్యాసంలో యుద్ధంవలన రైతుల కష్టాలు, నష్టాలు పెరిగిపోతున్నవనియు, వీటినన్నిటిని అరికట్టేందుకు ఒక ఆందోళన ప్రారంభించి, అఖిలభారత కిసాన్ సభవారి యాజమాన్యాన జరుపవాలని, ప్రకాశం పంతులు జమిందారీ రిపోర్టులోని సూచనలు వెంటనే అమలు పెట్టాలనీ, రైతు సంఘాన్ని స్థిరంగా వుండేటట్లు రైతులు పాటు బడాలనీ తెలిపిరి.

సభాధ్యక్షత వహించవలసిన రాహుల్ సాంకృత్యాయన్ గారు ఇండియా రక్షణచట్టం క్రింద అరెస్టు కాబడియున్నందున బీహారు పంజాబు నాయకుడును, అనేక కష్టపరంపరలకు గురియై 25 సం॥లు ప్రవాసశిక్షననుభవించినట్టియు, లాహోరు కుట్రకేసులో అండమాను దీవులకు పంపబడినట్టియు, పలుమారు నిరాహారదీక్ష పూనినట్టియు 70 ఏండ్ల వృద్ధు బాబాసోహన్‌సింగు భకానాగారిని తాత్కాలిక అధ్యక్షులుగ ఎన్నుకొనిరి.

రాహుల్ సాంకృత్యాయన్ గారి అధ్యక్షోపన్యాసం తే 26 ది మహాసభలో, జదువబడింది. (1, 2, 15 పేజీలలో ప్రకటించబడియున్నది.)

### తీర్మానాలు.

క్రింది తీర్మానాలు ఏకగ్రీవముగా ఆమోదించబడెను.

(1) రైతువుద్యమంలో ఎన్నో కష్టాలుపడి కడకు ప్రాణాలర్పించిన లాహోరు కుమార్ బీహారులలోని ధీరులగు బాభార్ సింగ్, గత సంవత్సరం కార్మికులకై మరణించినవారికి, ఆంధ్రుడు పెట్టవల్లి మరణానికి సానుభూతి తెలిపారు.

(2) యుద్ధంవలన కోట్లకొలది పనివాండ్రకు జీతగాండ్రకు సమస్తపదార్థాల ధరలు ముఖ్యంగా చక్కెర, కిరసనాయిలు,ఉప్పుపైన రైలుచార్జీలు అధికం చేయబడినందున మిక్కిలి కష్టంగా వుండుటచే, దరల హెచ్చుదలల తోపాటు జెల జీతాలు, దినకూలీలు హెచ్చించనందుకు బాధపడవలసి వచ్చినదని విచారించుచూ దేశముయావత్తు యిందువిషయమై గొప్ప వుద్యమాన్ని లేవదీసి, గవర్నమెంటును, రైల్వేలును, మున్సిపాలిటీలును పరిశ్రమపెట్టుబడిదారులును, పనివాండ్రకు యుద్ధమున్నంతవరకు అలవెన్సు యివ్వవలసినదిగా కోరిరి.

(3) ధరవలన హెచ్చింపుకై దేశంలో పనివాండ్రు ఎదుర్కొనుటకు అభినందించిరి.

(4) బొంబాయి, బీహారు మొదలగు రాష్ట్రాలలోని నాయకులను, వర్కర్లను ప్రభుత్వంవారు అరెస్టుచేయుట, డాల్మినగరంలో భయోత్పాతము గావించుట ఖండించారు.

(5) బొంబాయి రంగుమిల్లుపనివారలు తమ కోర్కె నెరవేరువరకు సమ్మె చేయవలెననియు వీరికి ప్రజలు సహాయ సానుభూతులు చూపాలని కోరిరి.

(6) బ్రిటిషుప్రభుత్వంవారు ఇండియా అనుమతిలేనిదే యుద్ధంలోకి దింపి, బ్రిటిషు ధనికవాదము హిందూదేశ ద్రవ్యాన్ని, పత్రకాన్ని, ఉప్పుపన్నులు, పారిశ్రామిక విధానాలమూలంగా ఆర్థికదుస్థితిని కలిగించినందులకు నిరసించిరి.

(7) రైతుల ఆర్థికావకాశములను ప్రభుత్వంవారు తమ సామ్రాజ్యవాదానికై చేయు యుద్ధమున వుపయోగించుటవలన భారతీయులకు దారిద్ర్యము కలిగినది. ఉదాహరణకు ఇండియా యుద్ధపు ఆర్డినెన్సు క్రింద సరకులను విరోధులకు పంపకూడదు. ఈజిప్టు దూది, ఆస్ట్రేలియా వూలు కొనుటయు, అనేక ఆటంకాలు తటస్థదేశాలకు ఎగుమతుల విషయంలో చేయబడినందునను కొద్దిపాటి దేశాలకై ఎగుమతిచేయు లైసెన్సులు యివ్వడంచేతను ధరవరలు హెచ్చింపబడెను.

పాటకజనులకు పంచదార, ఉప్పు, కిరసనాయిలు ధరలు. రైల్వేరేట్లు హెచ్చించుటవలన చాల కష్టంగాను, భారంగాను వున్నదని యీసభవారి అభిప్రాయము. వీటన్నిటికిని, ముఖ్యంగా యీసభ రైతులకు హెచ్చింపువ కేవలగా క్రిందిపద్ధతులను ఎదుర్కొనుటయే మార్గము.

ఎ. ధరలు హెచ్చుటకు పూర్వము వున్నటువంటి రేట్లనుబట్టి వ్యవసాయ కూలీలకు కనీసపు కూలి నిర్ణయించునట్లున్ను వ్యవసాయ పదార్థముల ధరలను హెచ్చుచేయకుండా చేసే పద్ధతి జరగకుండా తగినచర్య తీసుకొనవలెను.

బి. హెచ్చు ధరలు తగ్గుటకు తగిన వక్కృతి కలిగినచేయవలెను.

సి. కర్మాగారములలో తయారయ్యే వస్తువులమీద విశేషలాభాలు ఉండకుండా యుండుటకు ఆందోళన చేయవలెను.

డి. వార్ డియర్స్ అలవెన్సు కర్మాగారములలో పనిచేసే ప్రతికార్మికునకు రాబట్టుకొనుటకు చేసే ఆందోళనకు, సమ్మెలకు సహాయము చేయవలెను.

ఇ. ప్రస్తుతము ఎగుమతులమీదవిధించినన్ని బంధమును తొలగించి ఎగుమతికి తగిన వస్తువులను ఇతర దేశములకు ఎటువంటి నిర్బంధము లేకుండా పంపుటకు ఆందోళన చేయవలెను.

యఫ్. వ్యావసాయిక వస్తువులకును, కర్మాగారములలో తయారగువస్తువులకును, భేదముచూపుము రెండవదానికి తగిన వెలలు హెచ్చుటకుగాను అవలంబించే పద్ధతిని ఎదుర్కొనవలెను.

జి. విదేశములకు ఎగుమతి చేయుటకు కావలసిన, పదార్థములను తయారుచేయుటకు బ్రిటిషుప్రభుత్వము యిచ్చిన ప్రత్యేకహామిని తొలగించుటకు ప్రయత్నించవలెను.

హెచ్. అమెరికాసంయుక్త రాష్ట్రములు అవలంబించిన డబ్బు యిచ్చినచే అమ్మకము" (కాష్ అండ్ కారీపాలసీ) పద్ధతినే హిందూ దేశముపట్లను అవలంబించ వలెనని బ్రిటిషు ప్రభుత్వముతో పోరాడవలెను.

ఐ. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వములు విధించినయున్న పన్నులను వెంటనే తొలగించ వలెనని ఆందోళన చేయవలెను.

అన్నిరాష్ట్రములలోను ఆయా ప్రభుత్వములు కిసాను యుద్యమము పట్లను, రైతు ప్రచారకులపట్లను చూపెట్టిన అన్యాయములను, ప్రచారముమీద జరిపించిన దౌర్జన్యములను, యీసభవారు తీవ్రముగా ఖండించుచున్నారు.

---

# నూతన ఆంధ్రరాష్ట్ర రైతు సంఘము.

---

24 తేది రాత్రి కాశీబుగ్గ రహదారి బంగళాలో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ సభ్యులు సమావేశమై క్రిందివారిని 1940 సం॥నకు కార్యనిర్వాహకవర్గంగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు:- శ్రీ పుచ్చల శ్యామసుందరరావు

ఉపాధ్యక్షులు:- కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి,

సం. కార్యదర్శి:- గౌతు లచ్చన్న,

సభ్యులు:— తొన్నలగడ్డ రామలింగయ్య, ఇనుగంటి నారాయణరావు, పేటేటి వెంకటరత్నం, కామినేని వెంకటప్పయ్య, లావు అంకమ్మ, బి. శంకరయ్య, మేక వెంకటప్పయ్య, సదాశివన్ గారలు.

---

# జమీందారీల రద్దు.

---

### బెంగాలు రెవిన్యూకమీషను సిఫార్సు

---

బెంగాలురాష్ట్రంలో యావత్తు జమీందారీ భూమిని ప్రభుత్వం పూర్తిగాకాని, కొనుబడిధరను డిబెంచర్ల మూలంగా చెల్లించవలెననీ, ఈవిషయంలో అనవసరకాలయాపనం జరుగులోపుగ తాత్కాలికంగా వ్యవసాయాదాయం మీద పన్ను విధించాలనీ రెవిన్యూ కమీషను సిఫార్సు చేసింది. ఈపన్నువలన ఒకకోటి రూపాయలు ఆదాయం రాగలదట. ప్రభుత్వం డిబెంచర్లను తీర్చివేసి భూములను కొనడం నిమిత్తం ఒక సింకింగు నిధిని యేర్పరచాలని కమీషను సూచిస్తున్నది.

భూముల అమ్మకం ధరల విషయంలో కమిటి సభ్యులలో భేదాభిప్రాయాలు వచ్చాయి. 1939 లో పర్మనెంటు సెటల్ మెంటు జరిగిన నాటి శిస్తుకు 10 రెట్లు యివ్వాలని వ్యవసాయదారుల ప్రతినిధులు కోరుచున్నారు. ఇప్పటి పన్నులకు 16 రెట్లు యివ్వాలని జమీందారుల ప్రతినిధులడుగుచున్నారు.

ఈ కమీషన్ నివేదికను ప్రభుత్వంవారు ఆమోదించినయెడల జమీందారీ పద్ధతికి స్వస్తి చెప్పడంలో బెంగాలు రాష్ట్రం మార్గదర్శకమౌతుంది.

---

### చిత్తూరుజిల్లా రైతుసంఘం.

నూతన సంవత్సరానికి క్రిందివారు ఎన్నుకొనబడిరి.

అధ్యక్షుడు: ఆర్. నరసింహారెడ్డి, బి. ఎ., యల్. యల్. బి., కార్యదర్శి: సి. తిమ్మారెడ్డి, బి. ఏ., సహాయకార్యదర్శి - కాసిం, సభ్యులు: డి. యస్. వల్లభరావు, పి. సుబ్రహ్మణ్యం, వెంకట నారాయణ, సీతారామయ్య, కె. నరసింహారెడ్డి, శంకరనారాయణరాజు, వజ్రవేలు, రామబ్రహ్మం, సుందర రాజయ్యంగారు, శ్రీనివాసరావు, శ్రీకంఠంగారలు.

★

### చిత్తూరుజిల్లాలో తాలూకాగ్రామ, రైతుసంఘ ఎన్నికలు.

పై ఎన్నికలు ఏప్రెలు తే 10 దీలోగా ముగించి, కార్యవర్గపు వివరాలను జిల్లాసంఘానికి తెలుపవాలని జిల్లా సంఘాధ్యక్షుడు ప్రకటిస్తున్నాడు.

★

### మైసూరు సంస్థాన రైతు కూలీ విద్యాలయము.

పై వేసంగిపాఠశాల మే నెలలో మైసూరు సరిహద్దున యున్న గ్రామములో జరుపబడును. ఆచార్య రంగాగారు ప్రధానోపాధ్యాయులుగనుందురు. ఈ పాఠశాల విషయమై చర్చించి, తీర్మానించుటకు, జిల్లా రైతుసంఘము ఏప్రెలు "5" తేది పుంగనూరులో కలసుకొనును.

ఆర్. నరసింహారెడ్డి,
అధ్యక్షుడు.

---

నేషనల్ కాంపిటీషను, మద్రాసు.

నెం 7. మొత్తం అన్నరు 78.

| | | | |
|---|---|---|---|
| 18 | 27 | 20 | 13 |
| 21 | 12 | 19 | 26 |
| 17 | 24 | 23 | 14 |
| 22 | 15 | 16 | 25 |

# లఘు విమర్శలు:

—పి. వి. యస్.

## జిన్నాగారి చిందులు.

జిన్నా, మస్లిములీగు ప్రవర్తన దినదినానికీ మారిపోతూ వుంది. మహమ్మదీయులకు ఫలాని రక్షణలు కావాలని అని అడిగేదానికి బదులు భారత దేశాన్ని రెండుఖండాలుగా విభజించాలనీ, హిందువులు మహమ్మదీయులును ఎన్నటికిని ఒక్క జాతివారు కాజాలరనీ, భారత సైన్యం మహమ్మదీయ రాజ్యాలపై యుద్ధం చేయడానికి పంపకూడదని ఈవాగం లాహోరులో జరిగిన మస్లింలీగు మహాసభలో జిన్నాసాహెబ్ వుపన్యసించాడు. సైసర్గికంగా నొకఖండంగా నుండే ప్రాంతాలు స్వతంత్ర మహమ్మదీయ రాజ్యాలుగా పునర్నిర్మింపబడాలనీ, మైనారిటీగా వుండే ఇతరరాష్ట్రాలలో మహమ్మదీయుల నాలోచించి వారికితగిన రాజకీయేత్యాది రక్షణ లేర్పరుపవాలనీ, మహాసభలో తీర్మానం గావించబడింది. ఈవిధంగా హిందూఖండమని, మహమ్మదీయ ఖండమని వేర్వేరుగా యేర్పడినట్లయితే మైనారిటీసమస్య మరింత సులభముగా పరిష్కారం కాగలదనీ, దేశంలో శాంతి యేర్పడగలదనీ జిన్నాగారి నూతన సిద్ధాంతము.

ఇంతేకాకుండా ఇంకో బెదరుకూడా పెడుతున్నాడు. మహమ్మదీయుల కోర్కెలుగనక అంగీకరించబడకపోతే, స్వరాజ్య ప్రయత్నానికి భగ్నప్రయత్నాలను చేయడమేకాదు, అంతర్యుద్ధాన్ని కూడా లేవదీస్తాను, కబడ్దార్ అంటున్నాడు.

ఇటీవల దేశంలో మైనారిటీ సంఘాలన్నిటికీ తాను నాయకత్వం వహిస్తానని ఆహ్వానించిన జిన్నా నేడు ఆసంఘాలను ఎవరిదారివారిని చూచుకోమన్నట్లుంది. ముస్లిముల రాజనీతిమతాలు ఇతర సంఘాలవారికి అన్వయించ నవసరంలేదా? ఇండియాను వారందరికీ ఏవిధంగా పంచిపెట్టాలి? ఇదిసాధ్యమా? ఆలాంటప్పుడు ఎన్ని భారతఖండాలు ఏర్పడాలి? ఈయనకోరినటుల నే మస్లింఖండాన్ని కేటాయించేసినా, షియాలు, సున్నీలు మొదలగువారంతా ఉపఖండాలు చేయమని కోరితే ఆవిధంగా ముక్కలు ముక్కలుగా చేస్తుండవలసినదేనా?

అప్పుడే అఖిలభారత నిమ్నజాతిసమితి కార్యదర్శి జిన్నా ప్రకటనను ఖండిస్తున్నాడు

జిన్నాగారి వింతప్రవర్తన మస్లిములకే అసహ్యంగావుంది. బొంబాయి మాజీసభ్యుడు మహమ్మద్ భాయి ఇ. యం. కాజీగారు తీవ్రంగా నిరసించారు. మస్లింలీగు సభ్యులును, ప్రోగ్రెసివుగ్రూపు అధ్యక్షులును అగు మహమ్మదు రక్షీదు ఆలీబేగుగారు మస్లిములీగు సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

రాంఘర్ కాంగ్రెసులో మౌలానా అబ్దుల్ కలామ్ అజాదుగారు హిందువులు, మహమ్మదీయులు, ఒకే జాతివారని వుద్బోధించుట మున్నూ, కాంగ్రెసు కమిటీలన్నీ సత్యాగ్రహ కమిటీలుగా మారాలని గాంధిజీ హుకుం సాదరు చేయడమున్నూ, వెంటనే జిన్నాగారు యీవిధంగా చిందులు త్రొక్కడంచూస్తే జిన్నాగారు తోలుబొమ్మలాగ ఆడుతున్నాడని, వీరిని ఈవిధంగా ఆడించే శక్తి మరొకటి వెనక తప్పక వుండాలనీ ద్యోతకమౌతుంది.

మైవిధంగా బ్రిటిషు ఇండియాలో చిమ్మ ఎన్లమే కాకుండా, సంస్థాన వ్యవహారాల్లో కాంగ్రెసువారు జోక్యం కలుగజేసుకుంటుంటే దానికి ప్రతిగా అఖిలభారత సంస్థాన మస్లింలీగు నొకదానిని లేవదీశాడు.

★

## జిన్నా - గాంధీ.

జిన్నా భారతదేశ విభజనమునుగురించి గాంధిజీ హారిజనపత్రికలో ప్రకటించిన వ్యాసంలో మస్లింలీగు భారతదేశాన్ని విభజించ దలచుకుంటే దానికి తానుగాని, కాంగ్రెసుగాని ఆటంకం కలుగచేయమనీ, మస్లింపాలనాకూడా భారతీయ పరిపాలనే అవుతుందిగనుక దానినిఅంగీకరించి దానిక్రిందనే జీవిస్తానని తెలిపినాడు. ఏ విధంచేతనైనా కాంగ్రెసును నాశనంచేయాలనే వారికి ఇటువంటి విశాల హృదయాన్ని గాంధిజీ కప్పరిచినంత మాత్రాన ఏం లాభ ముండగలదు? ఇంతటి ప్రాముఖ్యానికి వచ్చి ఈలా చిందులు తొక్కడానికి కారణం గాంధిజీ మొదటినుంచీ ఎంతకంటే అంత లొంగిపోవడమే.

★

## సావర్కార్ జవాబు.

హరిజన పత్రికలో గాంధిజీ వ్రాసిన పై వ్యాసానికి హిందూ మహాసభాధ్యక్షుడు జవాబిస్తూ జాతీయతకన్నా మానవత్వమంతా ఒక్కటే అనే విశాలసిద్ధాంతం అనుసరించి బ్రిటిషువారి పరిపాలనక్రిందనే వుండడం మంచిది కాదా అని ప్రశ్నించాడు.

ముస్లింల విషయమై జిన్నా ఏవిధంగా పట్టుదల వహిస్తున్నాడో, హిందువుల విషయమై హిందూ మహాసభాధ్యక్షుడు వినాయక దామోదర సవర్కారుగారు పనిచేస్తున్నారు. జిన్నా, మస్లింలీగువారి ప్రకటనలను తీవ్రంగా విమర్శిస్తున్నాడు. భారతరాజ్యాంగ పరిపాలనలో హిందువులకే ఆధిక్యము, ప్రాధాన్యమువుండాలనీ హిందూత్వం వుండే స్వరాజ్యాన్నే హిందువులు అభిలషిస్తారనీ చాటుతున్నాడు. భారతదేశాన్ని రెండుఖండాలుగా చేయమని జిన్నా కోరడం, పంపకం విషయంలో కొడుకు తల్లినికూడాకోసి యివ్వమన్నట్లుంటుందని అన్నాడు.

లీగు దృక్పథానికిని, హిందూమహాసభ దృక్పథానికి హస్తిమశకాంతమంత దూరమున్నది. ఇక సామరస్యం కుదురు టెటులు? పైగా యిటువంటి పరిస్థితులు కలిగితే స్వార్థానికి వుపయోగించుకోడానికి మూడవపార్టీ వారున్నపుడు ఇవి సులభంగా సమసిపోవునుటకు ఆశించడానికి వీల్లేదు కూడాను.

ఈ అల్లకల్లోల మంతటికిని కారణమేమి? బాధ్యులెవరు? కాంగ్రెసే గనక మీనవేషాలు లెఖ పెట్టకుండా తనకార్యక్రమాన్ని త్వరితగతిన ప్రవేశపెట్టి యుండినట్లయితే యీ అల్లకల్లోల మంతా సూర్యునిముందు మంచువలె వుఫ్ అని ఎగిరిపోయి వుండేది. ఇప్పటికీ మించిపోయినదేమీలేదు. కాని తీవ్రమగు కార్యక్రమం ఏదీ పెట్టబడలేదు.

★

## మద్యనిషేధ మహోపకారం

బొంబాయిలో మద్యనిషేధం అమలుపెట్టక పూర్వం దేశీయ క్రయిస్తవులలో త్రాగుడు దురభ్యాసం ఎక్కువగా వుండటంవలన పురుషులకు పెళ్ళికట్నాలిచ్చి వివాహాలుచేయలేక పోయినందున అవివాహితులుగావుండే బాలికలు జాస్తిగా వుండేవారట. మద్యనిషేధ మమలుపెట్టిన తరువాత డబ్బు దాచిపెట్టుకొని కట్నాలుయిచ్చి పెండ్లిండ్లు చేస్తుండటంవలన అవివాహిత బాలికల సంఖ్య తగ్గిపోతున్నదట.

బెంగాలులోకూడ మద్యనిషేధం ఫలప్రదమైందని ప్రధాని శాసనసభలో తెలిపినాడు.

ఈవిధంగా మద్యనిషేధం ఫలవంతమై, బీద ప్రజల దారిద్ర్యం తొలగించుట కుపకరిస్తున్నదని స్పష్టమగుచుండినా, మద్రాసు ప్రభుత్వంవారు వదలకోవడం ఆశ్చర్యంగావుంది నిజంగా వీరు బీదప్రజల క్షేమం కోరేటట్లయితే, కాంగ్రెసువారు ఆరంభించిన ప్రోగ్రాముసు నిలిపివేయడానికి కారణంలేదు.

★

## సంస్థానాధీశులకు హెచ్చరిక.

ఇటీవల బరోడా ప్రజలసభకు పటేలుగారు వస్తారనేటప్పటికి సంస్థానంవారు బూజుపట్టిన అధికారాన్నంతా వుపయోగించి, ప్రజలమీద ఎన్నో నిర్బంధాలు కురిపించారు. కాలం మారిపోయినదన్న విషయం సంస్థానంవారు గుర్తించినవారుకారు. ఈనిర్బంధపు టుత్తర్వులవల్ల ప్రజల్లో ప్రాథమిక హక్కులకోసం రోషం, పట్టుదల పెరిగిపోయింది. ఈనెల తే 28 దీన మేహ్సానా నగరంలో బరోడా మండలిసభను పటేలుగా రధ్యక్షతన జరుపడానికి తీర్మానించారు. ప్రారంభకులుగా జవహరిలాల్ గారిని ఆహ్వానించారు. దీనితోనైనా బరోడా కండ్లు తెరుస్తుందా?

ఈ సంస్థానాధీశుల వైఖరి చూస్తే కండ్లుండికూడా కనబడని కబోదుల మాదిరుంది. ప్రజాభిప్రాయాలను, కాలచక్రాన్ని గమనించి తాము మారడం ఆవసరమని సంస్థానాధీశులు గుర్తించాలి. బ్రిటిషువారిపై నాధారపడి ప్రజాభిప్రాయాన్ని తృణీకరించడం శ్రేయస్కరంకాదు.

★

## ప్రాథమిక ఉపాధ్యాయులు.

గ్రాంటు స్కూళ్ళలోవుండే టీచర్ల సంగతి మహా ఘోరంగా వుంటుంది. రెండుమూడు రూపాయల జీతం మొదలుకొని పని చేసేవారు కూడా వుంటున్నారు. ఇకవ వీరుచెప్పే చదువు ఎంతశ్రద్ధగా వుంటుందో వూహించుకోండి. ప్రభుత్వంవారు చర్యగైకొని ఇటువంటి దరిద్ర పరిస్థితులను తొలగించాలి.

★

## కాంగ్రెసు-ఇంగ్లీషుపత్రికలు.

ఇంగ్లాండులో బ్రిటిషుప్రభుత్వం అంతర్వాణి అగు "టైమ్సు" పత్రిక రాంఘర్ కాంగ్రెసు, రాజీప్రతికూలసభ మొదలగువవన్నీ కలసి 300 మాటల్లో ప్రకటించింది. దీనికి ప్రధానంగా కనబడింది వానరావడం, మైక్ చెడిపోవడం. వార్తలకు పెద్దపెద్ద హెడ్డింగులు యిచ్చింది. అజాదు అధ్యక్షోపన్యాసం 33 మాటల్లో సరిపెట్టింది.

డైలీ టెలిగ్రాఫ్ పత్రిక 200 మాటల్లోఅంతా సర్దింది. పక్షపాతంగా లేకుండా అజాదు వుపన్యాసం 40 మాటల్లో, బోసువుపన్యాసం 40 మాటల్లో యిమిడ్చింది.

మాంచెస్టరు గార్డియన్ అనే పత్రిక అరకాలం ప్రకటించింది. డెయిలీ హెరాల్డు, న్యూస్ క్రానికల్, డెయిలీ మెయిల్ పత్రికలు చాలా ప్రాముఖ్యం యిస్తూ ప్రకటించాయి.

మన దేశంలో వుండే పత్రికలే వివిధరకాలుగా ప్రకటిస్తుండేటప్పుడు ఇంగ్లాండులోని పత్రికలు కొన్ని కాంగ్రెసు వార్తలకు ప్రాముఖ్యం యివ్వలేదంటే ఆశ్చర్యంగాని, విచారంగాని పడనవసరం లేదు. కాని దీనివల్లఒక్క విషయం మనం నేర్చుకోవాల్సివుంది కాంగ్రెసు తరఫున ప్రత్యేక ప్రచారం అవసరమని యిందువల్ల స్పష్ట

★

## బర్మా ఆదర్శము.

రెండున్నర యేండ్లు అధికారంలో వుండిన కాంగ్రెసు మంత్రులు భూమిలేని రైతులకు చేయలేకపోయిన మేలును బర్మాశాసనసభవారు చేయగలిగారంటే కాంగ్రెసు మంత్రులకు తలవంపులుగా నుండగలదు. భూమిలేని రైతులకు సులభముగు షరతులమీద యిచ్చివేయడానికిగాను వ్యవసాయభూమిని నిర్బంధంగా కొనడానికి ప్రభుత్వానికి అధికారమిస్తూ శాసనసభలో ఒక బిల్లు ప్యాసయింది. ఇదేగాక లోగడ మూడుశాసనాలనుచేసి యిటువ్యాపారంవలన స్వంతసేద్యం చేసుకొనువారి దగ్గిర నుండి షావుకారులకు భూమి సంక్రమించకుండులాగున తగు సౌకర్యాన్ని రైతుకు కలిగించియున్నారు. బర్మా శాసనసభవారు చేయగలిగింది కాంగ్రెసు మంత్రులకు ఎందుకు సాధ్యంగాకపోయింది? దీనికి కారణం ప్రత్యేకశ్రద్ధ లేకపోవడమేనంటే సత్యదూరం కానేరదు.

★

## స్వదేశీ ప్రచారం.

జన సముదాయం చేరే అవకాశం వున్నపుడు స్వదేశీ వస్త్రప్రదర్శనాలను ఏర్పరిచే పద్ధతి చాలాకాలంగా వస్తున్నది. ఈ ప్రదర్శనాలకు వచ్చేవారు కేవలం ఆదొక తమాషాగావచ్చి పోతున్నారేగాని, హృదయపరివర్తనం కలిగేవారు ఏ కొద్దిమందో వుంటారు. కాబట్టి స్వదేశీ వ్యాప్తి కావాలంటే ప్రతివూరిలోను స్వదేశీ సంఘాలు బయలుదేరాలి. స్వదేశీతప్ప విదేశీ వస్తువులను కొనవని దీక్ష వూనించాలి. యిటువంటి వారిని గురించి రిజిస్టర్లు పెట్టాలి. దీనికి చందాలేవీ చెల్లించవనసరంలేదు. ఈవిధంగా ఒక్క సంవత్సరం గనక స్వదేశీప్రచారం తీవ్రంగా సాగినట్లయితే నూర్లకొలది సంవత్సరాలు స్వదేశీ ప్రదర్శనాలవలన కలిగే ఫలితంకన్నా ఎన్నో రెట్లు ఫలితం కలుగుతుంది. కేవలం కంటి మాపులతోను, వుపన్యాసాలతోను, వ్యాసాలతోను పరిమార్పు కలిగెట్టుంటే భారతదేశానికి ఎప్పుడో స్వరాజ్యం వచ్చివుండేది. రానున్న జాతీయపోరాటంలో కాంగ్రెసుసంఘాలు యీపనికి పూనుకుంటాయా?

---

## ఆంధ్ర రైతాంగ విద్యాలయం

---

### విద్యార్థులకు హెచ్చరిక.

---

ఆయా జిల్లాలలోని, రైతు, కూలీ, యువజన, సోషలిస్టు, విద్యార్థి, కాంగ్రెసు, సంఘాలలో ఏ ఒక్క సంఘం శిఫార్సునైనా పొందినవారిని మాత్రమే మేము విద్యాలయములో విద్యార్థులుగ చేర్చుకోదలచాము. పైసంఘాల శిఫార్సులు పొందని వారిని చేర్చుకోము. కనుక దరఖాస్తులు పంపిన, లేక పంపదలచిన విద్యార్థులు తమ దరఖాస్తులమీద ఆయా స్థానిక సంఘాధికార్ల చేత శిఫార్సుచేయించి పంపగోరుచున్నాము. అలా పంపనివారి దరఖాస్తులు అంగీకరింపబడవు. విద్యార్థులంతా తే 6 దీకి యిడుపులపాడు చేరుకోవాలి. ఇడుపులపాడుకు చీరాలస్టేషనులో దిగి ఇంకొల్లు బస్సు ఎక్కాలి. విద్యార్థులు యీ సూచనలను గమనించ వలసిందని హెచ్చరిస్తున్నాము.

—ఆహ్వాన సంఘకార్యదర్శి.

---

# ఆంధ్రరైతాంగ విద్యాలయం

ఇడుపులపాడులో ఏప్రెల్ తే 7 దీ ప్రారంభం

పోషకులు:— సుబాసు చంద్రబోసుగారు.

ప్రిన్సిపాలు:— ఆచార్య రంగాగారు.

ఆంధ్రరైతాంగ విద్యాలయం ఇడుపులపాడులో ఏప్రెల్ తే 1 దీన ప్రారంభం అవుతుందని యిదివరలో ప్రకటింపబడింది. కాని కాలేజి విద్యార్థులకు అప్పుడే పరీక్షలయినందువల్ల విద్యాలయం ఒక వారంరోజులు వాయిదా వేయవలసినదిగా చాలామంది విద్యార్థులు కోరినమీదట విద్యాలయం ఇదివరలో ప్రకటించినట్లు ఏప్రెల్ తే 1 దీన గాక తే 7 దీన ప్రారంభించడానికి నిర్ణయించబడింది. కాలేజి విద్యార్థులు ఇతరులు యీ మార్పును గమనించ ప్రార్థన. విద్యార్థులు రాదలచుకొన్నవారు దరఖాస్తులు పంపుకోడానికి ఆఖరురోజు మార్చి తే 30దిగ నిర్ణయించబడింది. గనుక తే 30 ది వరకు దరఖాస్తులు పంపుకోవచ్చు. ఆ తరువాత వచ్చే దరఖాస్తులు అంగీకరింపబడవు. 200 మందిదాకా విద్యార్థులు వస్తారని నమ్మకం కల్గుతూవుంది. కావలసిన ఏర్పాటులన్నీ పూర్తి అయినాయి. ముఖ్యంగా కాలేజి విద్యార్థులు గూడ విద్యాలయానికి సౌకర్యంగ వుండేందుకు యీమార్పు చేశాము. కనుక కాలేజి విద్యార్థులు తప్పక యీ అవకాశాన్ని వుపయోగించుకుంటారని ఆశిస్తున్నాము. విద్యార్థులు తమ పరుపు, వాలంటీరు డ్రస్సు వారే తెచ్చుకోవాలి.

—ఆహ్వానసంఘ కార్యదర్శి

---

# అఖిలభారత ప్రాచ్య విజ్ఞాన పరిషన్మహామండలి

10-వ అఖిలభారత ప్రాచ్యవిజ్ఞాన పరిషన్మహామండలి సమావేశం తిరుపతిలో యీ నెల 21 తేదిన సమావేశమైంది. ఆహ్వాన సంఘాధ్యక్షుడు దివాన్‌బహదూర్ టి. ఏ. రామలింగం చెట్టిగారు. సభాప్రారంభకులు మద్రాసు యూనివర్సిటి వైస్ ఛాన్సలరు దివాన్ బహదూర్ యస్. యి. రంగనాథంగారు. భారతదేశాలు నుమూలలనుండి పండితుల నేకులు వచ్చారు. అధ్యక్షత వహించవలసిన పండిత మదనమోహన మాలవ్యాగారు అస్వస్థతచే రానందున వీరి చిత్రపటం అధ్యక్షస్థానంలోవుంచి, దానిని పుష్పమాలలతో అలంకరించి, మాలవ్యాగారి వుపన్యాసాన్ని చదివినారు.

## శ్రీ మాలవ్యాగారి అధ్యక్షోపన్యాస సారాంశము.

భారతదేశం ప్రాచ్యవిజ్ఞానానికి కేంద్రమగుట మాత్రమే గాక నలంద, విక్రమశిల రోజులలో దశ దిశలనుండియు పండితులు మనదేశమున కాకర్షింపబడినట్లు ఇప్పుడుగూడ మనము చేయవలెను.

ప్రతి విశ్వవిద్యాలయమునందును లేక పరిశోధనాగారమందును అన్ని ప్రాచ్య విజ్ఞాన భాగాలనుగూర్చి పరిశోధన జరుపుట వీలుకాదు, ప్రయోజనకరమును గాదు. ఒక్కొక్క ప్రదేశములో ఒక్కొక్క విషయం పరిశోధన జరుగవచ్చును. ఒక్కొక్క శాఖలో ఒక్కొక్క కేంద్రమునందు ఆవిషయమై దొరకు గ్రంథాలన్నియు నుండవలెను. ఇందుకుగాను కాపీరైటు అక్టు ప్రతి ప్రచురణకర్త మనదేశమందలి కేంద్ర గ్రంథాలయానికి ఒక పుస్తకం పంపవలెను.

ఆంగ్లదేశంలో భారత విజ్ఞానానికి సంబంధించిన లిఖితగ్రంథాలు, తామ్రశాసనాలు, పత్రములు మొదలగునవన్నీ భారతదేశానికి మరల యిచ్చివేయవలెను.

విజ్ఞానములో పటుత్వముంటే కత్తి చేతను తాంబు చేతనుగాక సౌమ్యమార్గాన విశేషంగా వ్యాప్తి చెందగలదు.

హిందూమత, విజ్ఞానరక్షణకు పురాణాలు చాల తోడ్పడగలవు.

ప్రాచీన కాలమును గూర్చి విచారించినంత మాత్రాన్నే లాభంలేదు. ప్రస్తుతవిషయంగూడ పరిశీలింపవలెను. ఈనాటి వాఙ్మయము వివిధ దేశభాషలయందుండుటవలన ప్రత్యేక సౌకర్యాలొసంగినగాని చాలామంది ఆభాషలను చదవడానికి వీలుండదు. కాబట్టి ప్రతి దేశభాష నుండియు కొన్ని భాగాలను హిందీ ఆంగ్లానువాదాలతో ప్రచురించవలెను. దీనివలన ఒక వాఙ్మయమును, దృక్పథాన్ని మరొకరు గ్రహించడానికి వీలుండి అనర్థదాయకములగు ప్రత్యేక రాష్ట్రాభిమానములు తొలగిపోవును.

ఇతర లిపుల కంటే దేవనాగరిక లిపి భారతదేశంలో ఎక్కువ తెలియునుకాబట్టిన్ని, యిది సమగ్రమును, శాస్త్రీయం కాబట్టిన్నీ దీనిని ప్రోత్సహించవలెను.

భూగర్భమున త్రవ్వి పూర్వవస్తువులను తీయు విషయంలో ప్రభుత్వంవారొక సమగ్రమగు విధానమవలంబించవలెను. ఈకార్యానికి ధనవంతులు కూడా తోడ్పడవలెను.

ప్రతి ముఖ్యస్థలమందును చిత్రవస్తు ప్రదర్శనశాల లేర్పడవలెను.

భారతదేశము మరల ఏకజాతిగా ప్రసిద్ధి చెందవాలంటే హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, పార్శీలు, మహమ్మదీయులు, క్రైస్తవులు ఒకరి విజ్ఞానములయందును, చరిత్రలందును మరొకరు అభిమానము చెందివుండవలెను.

ప్రాచ్య విజ్ఞానాన్ని, తత్వశాస్త్రాన్ని పఠించడం, పునర్నిర్మించడం మాత్రమేగాక వాని సందేశాన్ని ఇతర ఖండాలకుగూడా వ్యాపింపచేయవలెను.

ప్రతివారికి సహన భావముండి, ఇతరమతాలు గూడా మంచివేనని గ్రహించవలెను.

భౌతికవిషయాలను వదలి శ్రేయములను చేపట్టి ప్రాచీన వేదాంతవాక్యాలు ఆచరణయందుంచి, యితరులకు బోధించినపుడే, అన్ని మతాలవారు తమమతాన్ని, విజ్ఞానాన్ని నిరంతరాయంగా అవలంబించినపుడే ప్రపంచంలో శాంతి, సఖ్యభావముండును.

---

# వెంకటగిరి ఎస్టేటు

## రాజీపడిన డిక్రీలను మరల అమలుజరుపుట

దర్శితాలూకా కొర్లమడుగు గ్రామ నె 7-9 క్ల పట్టాదార్లమీద పట్టాల దాఖలా మూలం భూములకు రెండవకారు శిస్తులకుగాను కందుకూరు డిప్టికలెక్టరు దొరవారికోర్టులో 1929 సం॥లో రెంటుసూట్లు 195 నుండి 210 వరకు నెంబర్లు గలవి దావాజరిగించిరి. 2-వ కారు శిస్తులు యివ్వతగినవి కావని పట్టాదార్లు అన్సరుపెట్టుకొనిరి. విచారణజరిగి పట్టాదార్లమీద డిక్రీ ఇచ్చినారు. అందుమీద జిల్లాకోర్టులో పట్టాదార్లు అపీల్లు దాఖలుచేసుకోగా జిల్లాకోర్టులో రాజాగారి ప్లీడరు యహ్యాలీ సాహెబ్ గారున్నూ, వుత్తరఖండం పెమ్మరాజువారు జీ. కె. రామస్వామిఅయ్యరుగారు ప్రతివాదులతో రాజీ యేర్పాటు చేసుకొని ప్రతివాదిగారి ఖర్చులలో ½ భాగం, అసలు కలిపి రు 132-0-0 లకు తే 4-4-32 దిన సదరు రెండుదావాలు డిక్రీలకు ప్రతివాదులకు ప్రోనోటు వ్రాసియిప్పించ్చినారు. ప్రతివాదులు అపీల్లు వదులుకున్నారు. దరిమిలా సదరు ప్రాంసరీనోటుమేరకు వాదిగారి ప్లీడరు కనిగిరికోర్టు జె. రామనాథశర్మగారివద్ద ప్రతివాదుల బాకీ పైకం చెల్లించి రశీదులు పొందియున్నారు. ఇప్పుడు తిరిగి కందుకూరు డిప్టికలెక్టరువారి ఆఫీసులో డిక్రీలను అమలుజరుపవలెనని వాది వారంటు దరఖాస్తులు దాఖలుచేసినాడు. ప్రతివాదులు ఈకోర్టుకుపోయి పైసంగతులు పిటీషన్ పెట్టుకొనినారు. తే 9-4-40 దికె వాయిదా పడివున్నది.

—రాచపూడి వెంకట్రాయుడు.

---

# వెంకటగిరి ఎస్టేటు తాలూకా కచ్చేరి జప్తీకి పెటీషన్-

## ప్రతివాదులకు దావా ఖర్చులు చెల్లింపనందుకు.

పొదిలెలో శాపూరివారి భటవృత్తి యినాం పైన రెండవకారు శిస్తు రావలెనని రాజాగారు కనిగిరి డిస్ట్రిక్టు మునసబుకోర్టులో స్మాలు నెం 504/1936 రున దావాచేసిరి. అందుపైన ఇనాందార్లపైన డిక్రీ కాబడినది. సదరు డిక్రీ చెల్ల నేరదని యినాందార్లలో నొకరగు కావలి కాపురస్తుడు యీదర పిచ్చయ్యగారు మద్రాసు హైకోర్టులో నె 674/27 రున రివిషన్ దాఖలు చేయగా భటవృత్తి యినాంలలో యెన్నికార్లు అయినను సాగుచేసుకొనవచ్చునని, రాజాగారు రెండవకారుశిస్తు కోరుటకు హక్కులేదని తీర్పు చెప్పుచూ రాజాగారిపైన ఇనాందార్ల తాలూకు రు 40/ల చిల్లరకుఖర్చులకు 4-4-28 తేది డిక్రీ యిచ్చిరి. సదరు ఖర్చులపైకం యిప్పించమని పిచ్చయ్యగారు తిరిగితిరిగి అడిగినను రాజాగారి ప్లీడరు జె. రామనాథశర్మగారు యిదుగో అరుగోనని కాలం గడుపుచుండెను. పిచ్చయ్యగారికి విసుగుపుట్టి రాజాగారి పొదిలెతాలూకా కచ్చేరిని జప్తి చేయుటకు హద్దుల పట్టిలో సహా స్థిరాస్తి అమలు దరఖాస్తు కనిగిరి డిస్ట్రిక్టు మునసబువారి కోర్టులో దాఖలు చేసినాడు. అందుమీద రాజాగారి ప్లీడరుగారు కండ్లుతెరచి కోర్టులో ఖర్చులబాపతు 40/ల చిల్లరజమకట్టినారు.

రాచపూడి వెంకట్రాయుడు.

---




1 గంటలో యౌవ్వనము ఉత్కృష్టమైన సౌఖ్యమును పొందు భాగ్యము మా సుప్రసిద్ధ

'రమణ విలాసిని'

వలన కలుగును. ఒక గంట ముందుగ పాలతో ఒక మాత్రను సేవించినంతట వృద్ధుడు సయితము నవయౌవ్వనుడగును.

వెల రూ. 1/-

రాజవైద్య నారాయణజీ కేశవ్‌జీ.

(Z) 184 చైనా బజారురోడ్డు, మదరాసు.




లోధ్ర

గర్భాశయ రోగ నివారణి

కేసరికుటీరం — మద్రాసు.

---

చర్మరోగ నివారిణి-

పొడలు - తామర - ఎంగిలిచిడుము - కరపాణి - తీట - అడుసు పుండ్లు - కత్తిగాటు మంగలికత్తివలన - పుండ్లు 64 చర్మవ్యాధులకు దివ్యామృతము.

వలయువారు:— డబ్బి 1-కి 0-4-0.

కనుపర్తి వెంకటసుబ్బయ్య,

జమీన్‌రైతు పవర్ ప్రెస్, నెల్లూరు.

---

హోమియోపతి మందులు.

శాస్త్రీయమైన, నమ్మకమైన అమెరికన్ హోమియోపతిక్, బయోకెమిక్ మందులు సరసమైన ధరలకు దొరకును. ఆంధ్రదేశ మందంతటను ప్రఖ్యాతిగాంచిన ఔషధాలయము. క్యాటలాగు ఉచితము.

పాప్యులర్ హోమియోఫార్మసీ,

(ట్రెయినింగుకాలేజి సందుయెదుట)

రాజమండ్రి.

---

గుండాల

బంగారు, వెండి నగలు సిద్ధంగా ఉన్నవి—

*

నమ్మకమైన నగల వర్తకులు—

వెంకటసుబ్బారెడ్డి

*

మీ కోరికల ప్రకారం గుస్తే అన్నీ చేసి యిస్తాము—

*

బజారు - నెల్లూరు.

# నజరానా వ్యతిరేక సభలు

కృష్ణాజిల్లాలో ఈ నెలాఖరు లోపుగ చెల్లించవలెన నూతన ఆయకట్టురుసుములు అక్రమమనియు ప్రభుత్వమువారు రద్దు చేయవలెననీ క్రింది రైతు మహాసభలు జరిగినాయి.

## బెజవాడ, గన్నవరం, తాలూకాల రైతుమహాసభ

పైమహాసభ 19-3-40 వ తేది సా॥ 3 గంటలకు వుయ్యూరు ట్రావెలర్సు బంగళాలో శ్రీ కామినేని వెంకటరత్నంగారి అధ్యక్షతన జరిగింది. షుమారు 20 గ్రామములనుండి పిటీషనులు వచ్చినవి. గన్నవరం తాలూకారైతు సంఘాధ్యక్షుడు శ్రీ సుంకర సూర్యనారాయణగారు సమావేశోద్దేశమును తెలియపర్చుచు నజరానా పన్ను అక్రమాన్ని గురించి తెలిపిరి.

అధ్యక్షుడు శ్రీ కామినేని వెంకటరత్నంగారు ఉపన్యసించుచు ఆయకట్టు రుసుమును గురించి యథాస్తుత్యాంశ కాలువకు ఖర్చుపెట్టిన సొమ్ముపైన అధికాదాయమువచ్చు సూచనలు కన్పించుచున్నవనియు, అందువల్ల నజరానా చెల్లించమనుట న్యాయము కాదనియు, నీటి సప్లయిలో యిదివరకువున్న పద్ధతులు రైతులకు ఉపయోగకరముగా లేవనియు, కాలువలలో ఒండు తీయక పూడియుండుట వలన రైతులకు యిరిగేషన్ డిపార్టుమెంటు నష్టము కలుగచేయుచున్నదనియు, కాలువలనుండి వెంటనే పూడికతీసి వేయవలెననియు, ప్రభుత్వము తనస్వలాభము వచ్చు విషయములోనే శ్రద్ధవహించుట అన్యాయమనియు, రైతులాభముకూడ విచారించవలెననియు తెల్పిరి. నజరానాను రద్దుపరచవలెనని ప్రభుత్వమును కోరుచు విరమించిరి.

తరువాత హాజరైన రైతులలో కొంతమంది తమ గ్రామయిబ్బందులను తెలియపర్చుచు నజరానాను రద్దుపరచమని కోరిరి. ఈక్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించబడినవి.

### తీర్మానములు.

(1) ఏ విధముగాను రైతులు నజరానా చెల్లించలేరుగాన వెంటనే ప్రభుత్వమును నజరానాలను రద్దుపరచవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

(2) అనకట్ట వృద్ధిచేసిన్నీ ఆడుగు భూములు సరిగా పారునట్లు చేసిన్నీ అనకట్టపైన నదిలో వండు తీయించిన్నీ, వర్షములు ఆగిన తర్వాత కూడ అనకట్టపై హెచ్చునీటిని నిలుచునట్లుచేసి పెద్ద కాలవలలోను, పంటకాలవలలోను బ్రాంచి కాలవలలోను ఒండుతీయించి కృష్ణా నదినుండి నీరు సమృద్ధిగా, సరిగా పారునట్లుచేసి పాత డెల్టాకు యిచ్చినంత కాలము క్రొత్త ఆయకట్టు భూములకు నీరు సప్లయి చేయగలందులకు ప్రభుత్వము వారిని ఈసభవారు కోరుచున్నారు."

వెల్లంకి విశ్వేశ్వరరావు,
కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి.

★

## బందరు తాలూకా రైతుసభ.

తే 18 దిన పెడన గ్రామ సినిమాహాలులో శ్రీ కాకర్ల వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతన జరిగి నజరానాను పూర్తిగా రద్దుచేయాలని తీర్మానించారు.

పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డి,
కృష్ణాజిల్లా రైతుసంఘ ప్రధానకార్యదర్శి.

★

## కైకలూరు తాలూకా రైతుసభ.

17—3—40 తేది సాయంత్రం 3 గంటలకు కైకలూరు ట్రావెలర్సు బంగళాలో శ్రీ కామినేని వెంకటప్పయ్యగారి అధ్యక్షతక్రింద కైకలూరు తాలూకా ఆయకట్టు రైతులు సమావేశమయి ఆయకట్టు రుసుమును ప్రభుత్వంవారు పూర్తిగా రద్దుచేయాలని కోరిరి.

పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డి,
కృష్ణాజిల్లా రైతుసంఘ ప్రధానకార్యదర్శి.

★

## గుడివాడతాలూకా రైతుసభ.

కురమద్దాలి గ్రామంలో శ్రీ సుంకర సూర్యనారాయణగారి అధ్యక్షతన గుడివాడతాలూకా నూతన ఆయకట్టు రైతుమహాసభ 20-3-40 తేది మధ్యాహ్నం 3 గంటలకు జరపబడినది. ఈదిగువ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ప్రభుత్వము నజరానా వసూళ్లను మానుకొనవలెననియు, రాజధానిలో ప్రతిఫలప్రదమైన నీటి వసతులమీద వచ్చు సగటు ఆదాయము కన్న మూడురెట్లు అధికాదాయమునిచ్చు కృష్ణా డెల్టాలోని భూములకు నీటిసరఫరా వెంటనే తగినంత వృద్ధి చేయవలెననియూ తీర్మానించిరి.

సుంకర సూర్యనారాయణ,
అధ్యక్షుడు.

## కోవూరు తాలూకా వ్యవసాయ కూలీల మహాసభ

పై మహాసభ 17 తేదీన విడవలూరు గ్రామంలో కామ్రేడ్ దామినేని అక్కయ్య గారధ్యక్షతన జరిగింది. అల్లూరు రంగయ్యగారు సభా ప్రారంభకులు.

తాలూకా కార్యవర్గ ఎన్నికలు జరిగినవి దామినేని అక్కయ్య గారధ్యక్షులుగను, అల్లూరు రంగయ్యగారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి 22 తీర్మానాలు గావించిరి.

ముఖ్యమైనవి:—(1) అధికవడ్డీలాగు నాము పద్ధతి పోవాలనీ (2) కూలీల కొరకు కోఆపరేటివ్ గ్రెయిన్ సొసైటీలు స్థాపించాలనీ (3) సి. టి. ఆక్టు కులాన్ని బట్టిగాక క్రిమినల్ వృత్తిని బట్టివుండాలనీ (4) వ్యవసాయ కూలీలకు ట్రేడ్ యూనియన్ ఆక్టు అనువర్తించాలనీ (5) శివాయిబంజరు భూములు నిమ్నజాతులకేకాక బీద వారికందరికీ యివ్వాలనీ (6) తక్కువ కొలపాత్రలు పోవాలనీ.

★

## కోవూరుఫిర్కా రాజకీయసభ

పైసభ 16 తేది కామ్రేడ్ పూసపాటి నరసింహం గారధ్యక్షతన జరిగింది. కామ్రేడ్స్ బి. శేషయ్యగారు సభాప్రారంభకులు కే. చిన్నయ్య, అల్లూరు రంగయ్యగార్లు వుపన్యసించారు.

(1) జమ్మలపాళానికి సరియైన డొంక వేయాలనీ, (2) గంగవరం, జమ్మలపాలెం, పడుగుపాడు గ్రామాల్లో బడులు పెట్టాలనీ, (3) గంగవరం, పాటూరు గ్రామాలనీటిని P. W. D. వారు సరిగ్గా ఉంచాలనీ, (4) కోవూరు వ్యవసాయశాఖ రైతుల కుపకరించునటుల చేయాలనీ (5) కోవూరు బోర్డు పాఠశాల బాగా కట్టాలనీ, (6) గంగవరం గ్రామరైతులకు డిం-యిరీ హక్కులు యివ్వాలనీ, (7) అల్లూరులో ఎగ్రెలునుండే వాలంటీర్ల క్యాంపులు జరపాలని తీర్మానించారు.

అరెస్టులను నిరసించారు, ఇంటర్న్మెంటుచేయబడినవారికి అలవెన్సులు యివ్వబడాలి అన్నారు.


సకలమందులను చూచి మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




అమృతాంజనము




తామరమందు
సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును

రామకృష్ణ ఖాదీభాండారం
★
ట్రంకురోడ్డు—నెల్లూరు.
★
మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. సన్నము, జరీచీటు, రాజపాళెం, పొందూరు కనుపూరు, మున్నగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి గూడా యిస్తాం
రాయవరపు జగన్నాథం,
ప్రొప్రయిటరు.



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

పడిపోయిన కాళ్లు చేతులకు, క్షయించిన నాశానికి అమోఘమైనమందు—
✻
ఇంతకు మించినది భూలోకంలో లేదు—
★
వారం మందు రు 5 లు
★
బొమ్మా కేశవులు,
పబ్లిసిటీ స్పెషలిస్టు,
సంతపేట, నెల్లూరు.

సైన్టిఫిక్ టి. టి. మిస్త్రీ ఇంగువ
బహుమాన కౌపనులతో పౌను వెల రూ 1-14-0 లు.
వీలుకూడా కొని యీ లాభమును పొందుడు.

# నెల్లూరు తిక్కన జయంతి

---✲---

## పండిత శ్రీనివాసాచార్యులవారికి రు 116 ల బహూకరణం

ఆయుర్వేద భూషణ
భారతతీర్థ
శ్రీమాన్ వేటూరు
శ్రీనివాసాచార్యులవారు.



వీరు రచించిన యోగ రత్నాకర తెనుగు వ్యాఖ్యానానికి బహూకరణంగా 26 తేది సభలో శ్రీ తిక్కవరపు రామ రెడ్డిగారు నూటపదహార్లు సమర్పించిరి.

తే 26-3-1940 ది సాయంకాలము నెల్లూరు పురమందిరమున వర్ధమాన సమాజమువారు తిక్కన జయంతి మహోత్సవమును శ్రీ బెజవాడ గోపాల రెడ్డిగారి అధ్యక్షతన జరిపిరి. అనేకమంది పండితులును పురజనులును జిల్లాలోని వైద్యులును సభకు విచ్చేసిరి. రావుబహదూర్ ఏ. యస్. కృష్ణరావు పంతులు గారును, వైయ్యాకరణ పారావారీణ బ్రహ్మశ్రీ గాజులపల్లి హనుమచ్ఛాస్త్రిగారును విద్యాప్రవీణులు శ్రీ దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డిగారును ఉపన్యసించిరి.

అనంతరము రావల్ పిండి వాస్తవ్యులు యోగ రత్నాకరమునకు హిందీ టీకను వ్రాసిన కవిరాజ ఆయుర్వేద శాస్త్రి యిత్యాది బిరుదాంకితులు విద్యాధర విద్యాలంకారగారు. అమృతకర వ్యాఖ్యానము ప్రశంసించుచును లాహూరు నుండి పంపిన ఆశీర్వచనములను, రాజమండ్రి నుండి వైద్యశేఖర పాణ్యాడ వెంకటాద్రిగారు వ్రాసిన అభినందనమును చదివిరి.

పండితుల పెక్కురు శ్రీమాన్ శ్రీనివాసాచార్యుల వారిచే రచింపబడిన యోగరత్నాకర ఆంధ్ర వ్యాఖ్యానమును ఆయుర్వేదమునకు వారొనర్చిన సేవను కొనియాడిరి.

### రు 116 ల సన్మానము.

పిమ్మట శ్రీమాన్ ఆయుర్వేదభూషణ, భారత తీర్థ పండిత వేటూరు శ్రీనివాసాచార్యుల వారికి వారు రచించిన అమృతకరయను యోగరత్నాకర ఆంధ్ర వ్యాఖ్యానమును ప్రశంసించుచు శ్రీ తిక్కవరపు రామిరెడ్డి గారిచే వారితండ్రి లక్ష్మీ నారాయణ రెడ్డిగారి పేర ప్రతి సంవత్సరము రు 116 ల పండిత సన్మానమును యీసంవత్సరం శ్రీ ఆచార్యులవారికి అధ్యక్షులొసంగిరి. పండిత పోషకులగు శ్రీ తిక్కవరపు రామిరెడ్డి గారికి అభినందనముతో యోగరత్నాకర గ్రంథము రెండు సంపుటములను శ్రీ ఆచార్యులవారొసంగిరి.

తర్వాత శ్రీమాన్ ఆచార్యులవారిచే రచింపబడిన "అమృతోదయము" అను నాటకమునందలి నాల్గుసీనులు క్షయరోగమును విధ్వంసనము చేయు విధానమును తెలయజేయునవి ప్రదర్శింపబడినవి. ఈనాటకమును నెల్లూరునందలి సుప్రసిద్ధ నటకావతంసులు కడురమ్యముగ ప్రదర్శించిరి. అందు చెంచు, బూరుగపల్లి, నరసింహం, చంద్రశేఖరం మున్నగు నటకుల వేషభావాలు బహు చక్కగ అతికినవి. పండిత గోపాలాచార్యుల పాత్రను చెంచు నటించాడు. ఆగడ్డము, తలగుడ్డ కోటు మీద మెడల్సు అనిచూచి అచ్చటం గోపాలాచార్యులేనని ప్రేక్షకులు నిర్ఘాంత పొయ్యారు. మేకప్ అంత అతికిపోయిందన్నమాట.

ఈవిధంగా నాటి జయంత్యుత్సవము, పండిత సన్మానము దిగ్విజయంగా జరిగినవి.

శ్రీ అధ్యక్షులవారి ఉపసంహారోపన్యాసం తోడను కార్యదర్శిగారగు శ్రీ గుజ్జం వేంకట సుబ్బరామయ్య గారి అభినందనముల తోడను సభ పూర్తి గావింపబడెను.

—ఒక విలేఖరి.

---

## గూడూరు తాలూకా ద్వితీయ రైతుమహాసభ

గూడూరులో 30-3-40.

అధ్యక్షులు: వంగల్లు కోదండరామరెడ్డిగారు. సభా ప్రారంభకులు: ఆచార్య రంగాగారు. జాతీయపతాకం. శ్రీ కేశాల దశరథ రామరెడ్డిగారు.

---

## అల్లూరు వలంటీరు శిక్షణా శిబిరం

పై శిబిరం ఏప్రెలు 2-వ తేదీనాట 6-వ తేదీ ప్రారంభించబడును. ఇందు చేరగోరువారు 5-వ తేదీ సాయంత్రానికే రావాలని, వాలంటీరుకు రుసుము రు 3 అనీ ఆర్గనైజరు శంకరయ్యగారు వ్రాస్తున్నారు.

---

### "దోమల" ప్రమాదం.

జర్మనీనుండి 81 మంది హిందూ దేశీయులు స్వదేశానికి "దోమల" అనేస్టీమరులోవస్తుండగా మార్చి 3 వ తేది జర్మనులు ముంచేసిరి. కాని ప్రయాణీకులలో అనేకులు రక్షింపబడినటుల అసత్య వార్త ప్రకటించిరి. 81 మంది చనిపోయినారని లండను నుండి బ్రాడ్ కాస్టుకాగా జర్మనీ పశ్చాత్తాపం వెలిబుచ్చింది.


✲

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు 28 తేది సాయింత్రం నెల్లూరు స్టోనుహౌసుపేటలో ప్రస్తుత రాజకీయములను గురించి గంభీరోపన్యాస మొసంగిరి.


# వెంటనే విడుదలకు సిద్ధం

MALATI-MADHAVAM
TELUGU

ప్రొడ్యూసరు బి. యల్. ఖేంకాగారిచే
ఈచిత్రంయొక్క ప్రత్యేకఆధిక్యత ఫిలిం ప్రపంచంలో నిర్మించబడింది.




నటీనటులు! దేదీప్యమానంగా వెలుగుతుండే

డైరెక్టరు :
పి. పుల్లయ్య

భానుమతి, పుష్పవల్లి, కల్యాణి, సుబ్బారావు. శ్రీనివాసరావు, నారాయణరావు, కామేశ్వర రావు మొదలగువారు.

ఇది మెట్రోపాలిటన్ పిక్చర్సువారు
సమర్పిస్తుండే వీరగాథ.

సోల్ డిష్ట్రిబ్యూటర్సు:—
గుడ్విన్ పిక్చర్సు కార్పొరేషన్, బెంగుళూరు సిటీ.


కలంకంటే కత్తికంటే స్త్రీలు ఎక్కువ శక్తి గలవారు గాన రానున్నపోరాటంలో స్త్రీలు పురుషులతో బాటు నిలువవలెనని లాహోరు యువజన మహాసభలో శ్రీ బాలికా పాఠశాలలో జిన్నాగారు నుపన్యసించిరి.

★

మైసూరు సంస్థానం మహారాజాగారి తమ్ముడు మహారాజా గారి కార్యదర్శిని యీనెల 22 వ తేదీ మహారాజు భవనంలోనే ఒకరు హత్యచేశారు.

★

రాంఘుర కాంగ్రెసుకు 28 స్పెషలు రైళ్లే బండ్లలోను, 55 మామూలు రైళ్లలోను 35 వేలమంది గాంధీజీతోపాటు [illegible]

# జమీన్ రైతు

**29-3-1940**



## ఆంధ్ర రైతాంగ విద్యాలయం.

ఏప్రెలు నెల 7 వ తేదీ బాపట్ల తాలూకా ఇడుపులపాడు గ్రామంలో ఆచార్య రంగాగారి అధ్వర్యాన యీ విద్యాలయం ప్రారంభించబడుచున్నది. ప్రారంభకులు సుభాసు బోసుగారు.

ఇక 9 రోజులు మాత్రమే గడవుంది. ఒక్క ఆంధ్ర రైతాంగ విద్యాలయమే కాదు, యీ వేసవికాలంలో అనేక ప్రదేశాల్లో విద్యాలయాలు, వాలంటీయరు శిక్షాశిబిరాలు నడుపబడుచున్నాయి. నేటి ఈవిద్యాలయాలన్నిటికిని మూలబీజము ఆచార్య రంగాగారి రైతాంగ విద్యాలయమే. ఇది ఆరుసంవత్సరాల క్రింద ప్రారంభమై ప్రతియేటను అనేకమంది యువకులను రాజకీయార్థిక సాంఘిక శాస్త్రములందు శిక్షణనిచ్చి ఆంధ్రులసేవ కందిచ్చింది. ఇచట శిక్షణ పొందిన యువకులు ఆంధ్రదేశంలో ముందంజ వేస్తుండే తీవ్రవాద వుద్యమాలలో మూలకందంగా వున్నారను విషయం మనమందర మెరిగినదే. నేడు ఆంధ్రదేశ రైతువుద్యమం యింత ప్రాముఖ్యతకు వచ్చి ప్రజాదృష్టిని ప్రభుత్వ దృష్టిని ఆకర్షించగలిగిందంటే దీనికి ముఖ్యకారణం యీవిద్యాలయంలో శిక్షణపొందిన యువకులు గావిస్తుండే గొప్ప ప్రబోధమేనని అంగీకరించక తప్పదు. కాబట్టి యీ కేంద్ర విద్యాలయానికి అన్నిజిల్లాల నుండి యువకులు శిక్షణ పొందు సదవకాశాన్ని జారవిడువకూడదని హెచ్చరించుచున్నాము. రైతు, కూలి, యువజన, సోషలిస్టు, విద్యార్థి, కాంగ్రెసు సంఘాల సిఫార్సుపొందినవారే చేర్చుకొనబడెదరు. కాబట్టి ప్రతిసంఘం వారును ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖ్యంగా రైతుసంఘ బాధ్యతల నిర్వహించుచున్న, నిర్వహించనున్న రైతాంగ సేవ చేయుదలచువారు తప్పక ఆచార్య రంగాగారి వలన అఖిలభారత రైతుఉద్యమం యొక్క అభివృద్ధి కార్యసాను భవములనుండి గ్రహించు అవకాశం పోగొట్టుకొనకూడదు.

## సత్యాగ్రహం

### గాంధీజీ హెచ్చరిక.

సత్యాగ్రహం ప్రారంభించడం తప్పని సరిగా తేల్పడితే దానిలో పాల్గొనగోరేవారందరును మనఃపూర్వకంగానే పనిచేయాలిగాని అర్థాంగీకారంగా చేయకూడదు. ఇటువంటి వారితో సత్యాగ్రహాన్ని నేను అవలంబించను.

సత్యాగ్రహాన్ని నడిపించడం నిమిత్తం తమ కంఠమాత్రం ఇష్టంలేకపోయినా నాషరతులను అంగీకరించడం నాకు పనికిరాదు.

దేశంలో ప్రతి కాంగ్రెసుసంఘం సత్యాగ్రహ సంఘంగా యేర్పడాలి. అందరిపట్ల సద్భావం కలిగివుండడం, అస్పృశ్యతను యెంతమాత్రం పాటించక పోవడం, ప్రతిరోజూ నూలువడకడం, సదాఖద్దరుధారణ మొదలగు లక్షణాలు గలవారి పేర్లను నమోదుచేసుకోవాలి.

ఈ సంఘాలు చేస్తుండేపనిని రాష్ట్ర సంఘం వారు భారతకాంగ్రెసు కార్యాలయానికి ప్రతి నెలలో విధిగా పంపాలి.

బలవంతపెట్టి ఎవరిపేరునుగాని చేర్చరాదు.

జయిలులోకి వెళ్లడానికిన్నీ కష్టాలనుభవించడానికిన్నీ యిష్టమున్నవారు మాత్రమే తమ పేర్లను వ్రాయించుకోవాలి. వారికుటుంబాలకు కాంగ్రెసు సంఘాలు ధనసహాయం చేస్తాయని ఆశించకూడదు.

జయిలుకు వెళ్లని కాంగ్రెసు అభిమానులు సత్యాగ్రహంలో జోక్యం కల్పించుకుంటే దౌర్జన్యం తప్పకుండా కలుగుతుంది. అప్పుడు నేను సత్యాగ్రహం నిలిపివేయక తప్పదు. గనుక వీరందరూ వూరికే చూస్తూవుండాలి.

కేవలం అహింసవల్లనే భారతీయులు స్వరాజ్యాన్ని బడయగలిగారన్న కీర్తి యీ సమయంలో భారతదేశానికి కలుగవాలి.

అహింసయందు గట్టినమ్మకం కలవారు కొద్దిమంది వున్నాసరే నేను సత్యాగ్రహమును ప్రారంభిస్తాను. అది సఫలమవుతుంది.

ఒక నెలలోపుగ తగినంతమంది నమ్మకమైనవారు తమ పేర్లను నమోదుచేయించుకొని సరిగా నిర్మాణ కార్యక్రమాన్ని జరుపుతూవుంటే, ప్రోత్సాహకరమైన సూచనలు కన్పిస్తే సత్యాగ్రహ సంఘాలను తిన్నగా ఎప్పటినుంచి అమలులోకి తీసుకురాగలమో వూహించ వీలవుతుంది.

---

స్వాతంత్ర్య పోరాటం నేడో రేపో అంటున్నది. ఈ తరుణమున రానున్న భారత స్వాతంత్ర్య యుద్ధమును నడిపించవలసిన రైతాంగయువకులు అన్ని మూలలనుండి విచ్చేసి, శిక్షణ బడసి నేటి రైతాంగ దరిద్ర దాస్య అంధకారము నుండి వెలుగును విస్తరింపచేయుటకు రైతాంగ జ్యోతులై ప్రకాశించుచు సేవ చేయుదురని కోరుచున్నాము. అన్నిజిల్లా, తాలూకా రైతుసంఘాలు కొందరు విద్యార్థులను పంపి ప్రోత్సహించెదరని మా నమ్మకము. రంగాగారి అధ్వర్యమున యీ విద్యాలయం మునుపటికన్నను దివ్యంగా జరుగుగాక యని ఆశించుచున్నాము.

## దేశరక్షణ చట్టం.

### నిర్బంధ పరంపరలు

## జయప్రకాశ్ కు 9 నెలలు కఠినశిక్ష.

జమ్‌షెడ్‌పూరులో నిషేధకరమగువుపన్యాసం యిచ్చినాడని మార్చి 7 తేదీన అరెస్టుచేయబడిన అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శి జయప్రకాశ నారాయణగారికి 27 తేదీన 9 నెలలు కఠినశిక్ష విధించబడింది, "బి" క్లాసు యిచ్చారు.

★

మద్రాసు. 20:

మదరాసు ప్రెస్ లేబరుయూనియను ప్రధాన కార్యదర్శి యం.నటరాజను, టొబాకోవర్కర్సు యూనియన్ ప్రధానకార్యదర్శి టి. ఆర్. సుబ్రహ్మణ్యం యస్. ఆర్. సుందరరాజలుగార్లను అరెస్టుచేశారు.

★

రాంఘర్ 21

అఖిలభారత అహరారు పార్టీ అధినియంత యాగాషామహమదు సులేమాను రాంఘర్ కాశీప్రతినిధులసభకుపోయి తిరిగి వస్తుండగా రాంచీరోడ్డు స్టేషనులో అరెస్టుచేశారు.

★

కాకినాడ 25:

శ్రీ పర్వతనేని వెంకటేశ్వర రావుగారిని అరెస్టుచేశారు. పోలీసువారు కాంగ్రెసుసోషలిస్టు పార్టీ ఆఫీసు సోదావేసి కొన్నికాగితాలు, పుస్తకాలు స్వాధీనపరచుకొన్నారు.

★

బొంబాయి 25:

గిర్ని కర్మకారు సంఘ ప్రధానకార్యదర్శి ఆర్. ఎస్. నింబుకరుగారు, యూనియన్ ప్రముఖులు కార్నిక్, మూరారీగాగ్ గారలు అరెస్టుచేయబడిరి.

★

పాట్నా 28:

అఖిలభారత మజ్లిస్ ఇ. అహరారు 6 వ డిక్టేటరు మహజ్జా డా. సయ్యద్ షాప్ గారు అరెస్టుచేయబడిరి.

★

నెల్లూరు:

భీమవరపు శేషయ్య (అల్లూరు), అల్లూరు రంగారెడ్డి (అల్లూరు), బస్వారెడ్డి శంకరరెడ్డి (అల్లూరు) జిల్లారైతుసంఘ కార్యదర్శి, తోన్నా వెంకటశెట్టి (తలమంచి) గారలు తలమంచిలో 17-3-40 తేదిన యిచ్చిన వుపన్యాసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వుందిగాన యికముందు యిట్టి వుపన్యాసాలు యివ్వకూడదని నోటీసు యివ్వబడింది.

★

### పంజాబులో 304 అరెస్టులు.

ఇండియా డిఫెన్సుఆక్టు అమలు పెట్టబడిన నాటినుండి 340 మంది అరెస్టుచేయబడిరి.

★

### బెంగాలులో 535 అరెస్టులు.

ఇండియా డిఫెన్సుఆక్టు అమలు పెట్టబడి నప్పటినుండి బెంగాలులో 535 మందిఅరెస్టుచేయబడిరి.

ఫిలిం డైరెక్టరు, నెల్లూరువాసి
**శ్రీ వై. వి. రావుగారికి**
త్వరలో నెల్లూరు పౌరులు
సన్మాన మిచ్చెదరు.

## అంతర్జాతీయ రంగం

సమ్మనరు వెల్సుగారింకా అమెరికా చేరలేదు. న్యూయార్కు వెళ్లగానే రూజువెల్టుగారికి తాను తెలుసుకున్న సంగతులన్ని పూసగ్రుచ్చినట్లు నివేదిస్తాడట. అటుపైనగాని రూజువెల్టుగారు కీ॥ శే॥ విల్సను ధోరణిలో మరొక రేడియో వుపన్యాసం యివ్వరట.

★

ఫ్రెంచి ప్రభుత్వంలో మళ్లీ మార్పు. కొత్త గవర్నమెంటులో సోషలిస్టులు ముగ్గురున్నందువల్ల మళ్లీ "పాపులరుఫ్రంటు" అధికారంలోకి వచ్చిందనుకుంటారేమో! భ్రమపడకండి! సంపూర్ణమైన కాపిటలిస్టు ప్రభుత్వంలో సోషలిస్టులను మూడుసీట్లు. అంటే, డలాడియరు ఇందులోనూ వున్నాడు. ఆయన యుద్ధమంత్రి. ఆర్థిక మంత్రి రేనాడుగారు ప్రధానమంత్రి. ఈయనంత వాడాయన, ఆయనంతవాడీయన. సామ్యవాద శక్తులను ప్రతిఘటించడంలో. అందులో ఏమీ సందేహములేదు. డలాడియరు ప్రధానిగా లేకపోయినా, ఈకొత్త మంత్రివర్గపు పాలసీ పూర్తిగా డలాడియరుదే అని చెప్పాలె.

★

కమ్యూనిస్టు శాసనసభా ప్రతినిధులకు పౌరసత్వపుహక్కులేకుండాచేయడమే గాక, రహస్యంగా స్పెషలుకోర్టులో వీరిని ఫ్రెంచిప్రభుత్వం వారు విచారిస్తారట. ఇదంతా దేనికోసం? ఈ మర్యాదస్తుల అపరాధమేమి? అని అడుగుతారా వినండి చెబుతాను. "ఫ్రెంచిప్రభుత్వం పెద్ద పెద్ద షావుకార్లది. వారి సామ్రాజ్యరక్షణకోసం ప్రజలెందుకు ఆహుతి కావాలి. నిజంగా ప్రపంచ రక్షణ కోసం కాదీయుద్ధం. కనక సత్వరంగా శాంతి సమాలోచనలు జరుపుమని ప్రజలు ప్రభుత్వానికి చెప్పండి" -ఇది ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీవారి ప్రకటనయొక్క సారాంశం. ప్రభుత్వదృష్టిలో ఇది వురితీతకు పాత్రమైన నేరం.

★

జర్మనీప్రభుత్వం చేంబర్లేన్ పద్ధతి నవలంబిస్తున్నది. జర్మనీ యుద్ధాశయములను, శాంతి సమాలోచనలను ప్రకటించే కరపత్రాలను ఫ్రెంచి సోల్జర్లకు విమానముల మీదనుంచి జర్మనువైమానికులు పంచిపెట్టినారు. దానికి ఫ్రెంచిసైన్యం తుపాకుల కాల్పులతో జవాబు చెప్పినారు.

★

ప్రపంచంలో నవ్యయుగ స్థాపనకై హిట్లరు, ముస్సోలినీ స్టాలిను త్రయం కలసి సంప్రదిస్తున్నారని ఒక వార్త వచ్చింది. ఎంత వింత! మర్నాడే అది నిరాధారమైనదని తెలియవచ్చిందిఇది మరీ వింత!

★

మాలటావు రష్యాకు ప్రయాణం చేస్తున్నాడని ఒకనాడు, లేదని మర్నాడు వార్తలు వచ్చినవి. జర్మనీకి రష్యా అవసరం వున్నది గాని, రష్యా జర్మనీమీద ఆధారపడడం లేదు గనక రిబ్బెనుట్రాప్ మాస్కోకు రావాలె అని సోవియటు ప్రభుత్వంవారికి పట్టుదలగా వున్నదట.

★

అమెరికానుండి రష్యాకు పెట్రోలియం వస్తున్నదట. అదిగాక దూరప్రాచ్య భాగంలోనే మరొకచోట చమురుదొరికే ఏర్పాట్లు చేసుకుంటున్నదని జపానువార్తలు తెల్పుతున్నవి.

★

ఫిన్లండులో కొత్త గవర్నమెంటు. పాలసీ ప్రాతదే. రష్యాతోటి సంధి ఫిన్లాండుకు అవమానకరమైనప్పటికీ, రక్తప్రవాహాల్లో దేశాన్ని ముంచేకంటే, శాంతిభద్రతల క్షేమకరమగుప్రభుత్వం తీర్మానించుకొన్నదని అధ్యక్ష కేలియోగారు ప్రకటించినారు.

# అఖిల భారత కిసాన్ సభ

## పళాసాలో రైతులు బ్రహ్మాండంగా యాభై వేలు సమావేశమగుట.

### మహాసభ నాటికి వర్ష ప్రతికూలము తొలగుట.

వరుణదేముడు రాంఘుర్‌తో పాటు ఇక్కడా కొంత మారుబారుజేశాడు. ముందుగా వేసిన పందిర్లు పడిపోయినవి. పాకలంతా క్రింద బురదైపోయి కూర్చోను వీలుగాకుండా ఏర్పడ్డది. అందరు భయపడ్డారు. కాని అన్ని తుందుడుకులు తే 24 ది నాటికి శాంతించినవి. ఆకాశం మేఘావృతమైనా బ్రహ్మాండంగా వర్షం కురవబోతుందని క్షణక్షణం భయపెట్టినా? అక్కడక్కడా పడిచినుకులు రాలుచురాలినా? చివరకు ఏమీ చేయకుండా ఆప్రజాసముద్రం నెత్తిన రెండు చినుకులుకూడా రాలకుండా మహాసభ నిర్విఘ్నంగా నెరవేరింది.

★

తే 23 ది నాటికే అఖిలభారత కిసాన్‌సభ కమిటీసభ్యులు స్వామి సహజానంద, ఇందులాల్ యాగ్నిక్, కె.యం.ఋఖారీ, బకింముఖర్జీ, మోహన్‌లాల్ గౌతమ, సురేష్ దేవ్, డాక్టరు భాగ్ సింగు, కర్తార్ సింగ్ గేవ్, సురేష్ దేవ్, దేశాయ్, కార్యానందశర్మ, బాబాసోహన్ సింగ్, రామలింగ్ తేవర్ మున్నగు ప్రముఖులంతా వచ్చారు. తే 25 ది దత్తమజుందార్ వచ్చారు. రంగాగారు అంతకుముందే వచ్చియున్నారు.

★

తే 24, 25 దులు అఖిల భారత కిసాన్ కౌన్సిలు సమావేశమై, చిత్తు తీర్మానాలు చర్చించారు. తే 26 ది ఉదయంకూడా.

★

అసలు మహాసభకు అధ్యక్షత వహించవలసిన రాహులసాంకృత్యాయనగారు అరెస్టుకాబడినందున వారికి బదులు తాత్కాలికా ధ్యక్షులుగా పంజాబ్ కిసాన్ నాయకులు, పెషవర్ లాహోర్ కుట్రకేసులో 18 సం॥ములు అండమానులో ప్రవాస మనుభవించిన 70 సం॥ల వృద్ధుడు బాబా సోహన్‌సింగుగారిని అధ్యక్షులుగా ఎన్నుకొనిరి. కాని రాహుల సాంకృత్యాయన్‌గారి అధ్యక్షోపన్యాసం వ్రాసిపంపిరి.

★

తే 26 ది మహాసభ జరుగనున్నది. ఉదయం మొదలు ఏ ప్రక్కజూచినా నేల యీనినట్లు ప్రజాసమూహాలు మూగసాగినవి. కొండజాతులు తప్పెట్ల తాళాలతో వేలకొలది ఉత్సవంచేసుకుంటూ వస్తూంటే ఆమహాదృశ్యం చూచితీరాలె. ఇంత పెద్ద మహాసభలు ఆంధ్రదేశంలో రెండే జరిగినవి. ఒకటి కాకినాడ కాంగ్రెసు, రెండవది యీ రైతుసభ. వరుణదేముడు ఈదినం ఒక్క చినుకురాలనివ్వలేదు. ఇంత సమూహం ఎండలో మాడుతూంటే ఆసే కనికరంతో కాబోలు ఎండదేముడి కిరణాలు భూమిమీద బడకుండా నక్షత్ర మండలంలో పెద్దగుడారం వేసినట్లు ఆకాశం మేఘావృతమైంది.

★

మహాసభ 26 తేది సాయంత్రం 4 గం॥కు సమావేశమైంది. 1 గంటనుండే రైతులు వచ్చి మూగినారు. 4 గం॥కు నాయకులంతా లోకల్ ఫండు బంగళానుండి 3 ఫర్లాంగులు ఉత్సవంతో సభావేదికవద్దకు అరుదెంచారు. ఆ ఉత్సవంలో ఎన్నో వేల రైతులు పాల్గొన్నారు.

★

శబ్దవిస్తరణ యంత్రం అమర్చారు. అందువల్ల దూరంలోఉన్న ప్రజలకు కూడా బాగా వినిపించింది.

అప్పారావు మున్నగు రైతుగేయకులు పాటలు పాడారు. ఎఱ్ఱజెండా స్వామి సహజానంద గారు ఎగురవేస్తూ హిందీలో ఉపన్యసించారు.

★

రైతునాయకుల మరణానికి సానుభూతి మున్నగు తీర్మానాలైన వెనుక 3 ఎకరాల మెట్ట మేటరు గల పేనల్ డిమాండు తీర్మానం ఆచార్య రంగాగారు ఉపపాదించారు. ఈతీర్మానంమీద రంగాగారు, బకిం ముఖర్జీ, మోహన్‌లాల్ గౌతమ, దత్తమజుందార్, దివాకర పట్నాయక్ మున్నగు నాయకులు తెలుగు, ఇంగ్లీషు, హిందీ, ఉరియాలలో మాట్లాడారు. హిందీ ఉపన్యాసాలు చాలాభాగం తెన్నలగడ్డ రామలింగయ్యగారు అనువదించారు. దివాకర్ పట్నాయక్‌గారి ఉరియా ఉపన్యాసం మాత్రం ఆహ్వాన సంఘాధ్యక్షులు పుల్లెల శ్యామసుందరరావుగారు అనువదించారు. రాత్రి 7½ వరకు సభ జరిగింది. తర్వాత 27 తేది మధ్యాహ్నం వాయిదా వేశారు.

★

27 తేది సభలో జమీందారీపద్ధతి ఆపే పెట్టి పొమ్మనుకేసి ఆ మహాసభలో తగులపెట్టబడునని కూడా ప్రకటించారు.

★

అకాల మరణదేవత మ్రింగేసిన రైతుకవి శెట్టిపల్లిగారి స్మారకార్థం ఇక్కడ దక్షిణగేటుకు "శెట్టిపల్లి గేటు" అని నామకరణం చేశారు.

★

తెలుగుజిల్లా లన్నిటినుండి ప్రతినిధులు ప్రేక్షకులు వచ్చారు. ఆంధ్ర సోషలిస్టు సంఘంవారు కూడా తోడ్పడ్డారు.

పుల్లెల శ్యామసుందరరావు, గౌతు లచ్చన్న, దుక్కా సూర్యనారాయణరెడ్డి, గవినాక్ మున్నగు యువకులంతా దిట్టంగా పనిచేశారు.

★

ఆచార్యరంగాగారి సతీతిలకాన్ని జూడాలని వచ్చే ఆస్త్రీల గుంపును ఆపలేకపోయ్యారు. పాపం! భారతీదేవిగారు జ్వరంవల్ల పడుకొన్నా కూడా రైతుస్త్రీలు కష్మ్మ చేశారు. కౌను! మనమెంత వద్దంటేమాత్రం మూఢరైతుజనం తమ సేవకుల్ను ప్రేమించడం తప్పా?

★

తక్కిన వివరాలన్నీ ఏప్రెలు తే 8 ది ఉగాది నాడు వెలువడే జమీన్‌రైతు కిసాన్‌సంచికలో చూడండి.

అఖిలభారత కిసాన్ సభానాయకులు, మహాసభాదృశ్యాలు, ఇత్యాది బొమ్మలుకూడా ఆ సంచికకే పంపెదను.

★

ఎవరెంత కుళ్లిచచ్చినా రంగాగారి రైతుకృషి 5 సం॥లలోనే యింత మహావృక్షమై ఆశ్చర్యం గొల్పుతున్నదంటే రంగాగారి నిష్కామకర్మకు భారతదేశ రైతులు కృతజ్ఞులుగాక తప్పదు.

మా. విలేఖరి.

---

# ఉగాదికానుక - కిసాన్ సంచిక

ఏప్రెలు 8 తేదీ ఉగాదికానుక, కిసాన్ సంచిక వెలువడును

ఇందు అఖిలభారత కిసాన్ నాయకుల ఫోటోలు, పళాసాలో జరిగిన రైతుమహాసభ కార్యక్రమం, ఉపన్యాసాలు, ఫోటోలు మున్నగు వివరమంతా ప్రకటింపబడును.

ఏజంట్లు, ఇతరులు ముందుగనే ఆర్డర్లుపంపండి.

ముఖ్యమైన పద్యాలు, వ్యాసాలు మున్నగునవిగూడా అథమం

**4-వ తేది లోపల పంప ప్రార్థన**

సంపాదకుడు,
జమీన్‌రైతు, నెల్లూరు.

# సినిమా పేజీ:

## భరత నాట్యమండలి

శ్రీమతి రుక్మిణీ అరండేలుసతి.

కళ లన్నిటిలోకి, ప్రత్యక్షముగా నాట్య కళే మానవుని భావ ప్రకటనకు సాధనముగా వున్నది. లయానుగుణ్యమైన సంచలనము మానవ స్వభావములోనే స్వతస్సిద్ధముగా వున్నది కాబట్టి. ఐతే, అంతమాత్రము చేత నాట్యకళ సులభసాధ్యము కాదు. ఎందుచేత నంటారా, నాట్యము ముఖ్యముగా శారీరకమైన కళ ఐన ప్పటికీ, శారీరకతత్వాన్ని అధిగమించి వెళ్లినప్పుడుగాని ఆ కళయొక్క పరమార్థాన్ని మనం కనిపెట్టలేము. దాన్ని సాధించినప్పుడే మానవుడు తనలోవుండే దైవత్వాన్ని వ్యక్తీకరించ కలుగుతాడు. తక్కిన నాట్యరీతు లన్నిటికంటే కూడా భరతనాట్యంలో యిమిడివుండే ప్రధాన విశేషం యిది. భరతనాట్యం ప్రయోగించే వ్యక్తి ఒకవిధమైన భావాన్నతత్వాన్ని, ఒక వున్నత ప్రమాణాన్ని అందుకొంటాడు. ఆ ప్రమాణా న్నందరి క్రిందకి దిగలేదు.

సామాన్య నిదర్శనాన్ని ప్రకటించటానికి తక్కిన నాట్యపద్ధతులలో వీలవుతుంది గాని భరతనాట్యంద్వారా సాధ్యంకాదు. ఏది ఏమైనప్పటికీ మతము, వేదాంతము, మతగ్రంథాలు ఏ విధంగానైతే ప్రపంచానికి సందేశమివ్వగలవో నాట్యం కూడా విశిష్టమైన ఒక సందేశాన్ని మానవకోటికి ప్రసారించటానికి సమర్థమైనదే. అందులో ముఖ్యంగా భరతనాట్యం సంగీతము (గాత్ర, జంత్రములు) ఆహార్యము, శిల్పము మొదలైన వివిధకళలయొక్క సరసమ్మేళనమని చెప్పవచ్చు.

### నాట్యసందేశం:

పశ్చిమఖండంలో వాడుకలోవుండే నాట్యకళకు, మనదేశపు భరతనాట్యానికిగల ప్రధాన భేదం ఏమంటే మననాట్యం జగత్తుకంతటికీ స్పష్టమైన విశిష్టమైన ఒక దివ్య సందేశాన్ని అందిస్తుంది. సాంకేతికమైనభాష చేతను, అభినయం చేతను ఈశ్వరార్పణ బుద్ధితో ప్రయోగింపబడిన నాట్యంద్వారా ఆధ్యాత్మిక సంపదను. లోకోపదేశాన్ని వెదజల్లవచ్చు. సౌందర్యోపాసనవల్ల ఈ జగత్తును అనుదాత్తతనుండి, అసభ్యతనుండి, కాఠిన్యమునుండి, తప్పించి, సంస్కృతిని సహృదయతను వ్యాపింప చేయవచ్చు. భారత నాట్యములో ప్రతి విన్యాసము, ప్రతి అభినయము, అర్థవంతమైనది. రసభావములతో కూడుకొన్నది. అందుచేత జీవిత చరమావధిని, జీవిత లక్ష్యమును తెలిపికోటానికి అది తోడ్పడగలదు. భరత నాట్యముయొక్క సాంకేతికమందు అనభిజ్ఞులైన వారు కూడ ప్రకృతి రామణీయకత నుండి పొందెడి అవ్యయానందంవంటి ఆనందాన్నే ఈ కళ నుండి పొందగలుగుతారు.

### దేవాలయ వాతావరణం:

భరతనాట్యం ఏ యాధ్యాత్మిక సంపదచేత విలసిల్లుతున్నదో, అదే యాధ్యాత్మిక భావబంధురతచేత దక్షిణదేశపు సంగీత, శిల్ప శాస్త్రములు కూడా పరిఢవిల్లుతూన్నవి. ఈవిషయం తెలిసినంతట భరతనాట్యం ముఖ్యంగా దేవాలయాలకు అన్నప్పుడు ఆశ్చర్యపడ నక్కరలేదు. భరత నాట్యం ఎక్కడప్రయోగింపబడ్డా ఆదేవాలయపు పవిత్ర వాతావరణాన్ని కూడగట్టుకొని వినపడుతుంది.

పూర్వకాలంలో ఏవిధంగానైతే దేవాలయమే సమస్త విజ్ఞానానికీ, కళలకూ కేంద్రంగా వుండేదో, ఆదేవిధంగా భావి కాలంలో కూడా మన కళలకు, మన సంస్కృతికి దేవాలయమే ఆలవాలంగా వుండవలెను. అలాంటి ఉదాత్తమైన అకలుషితమైన వాతావరణంలోనే ఈనాట్యకళ యొక్క నిజార్థము భావ గాంభీర్యము ప్రస్ఫుటం కాగలవు. దేవాలయనృత్యం ఈ కాలంలో హేయకళగా పరిగణించబడటం విచారకరం. కళ ఏమాత్రము క్షీణించలేదు. కళను ప్రయోగించే నటీ, నటుల జీవితాలు క్షీణించినవి. భవిష్యత్కాలంలోనైనా సౌందర్యోపాసకులు, సౌందర్య ప్రచారకులు నగు ఉత్తమ నట శ్రేష్ఠులు పవిత్రవంతములైన దేవమందిరాల్లో తమ కళను ప్రదర్శిస్తారని ఆశిస్తున్నాను. భరత నాట్యం యొక్క ఈయాధ్యాత్మికతత్వాన్ని నటుడు, ప్రేక్షకుడూ ఉభయులూ గ్రహించినప్పుడే ఆకళ యొక్క ఉన్నతోద్దేశం నెరవేరుతుంది. నాట్యకళ చాలావరకు సభ్యులను సంతోషింపచేయటానికే. భరతనాట్యం జగత్కల్యాణం కొరకు వుద్దేశింపబడినప్పటికీ ముఖ్యంగా ఈకళ భగవత్కైంకర్యం నిమిత్తమేనని చెప్పవచ్చు. నటునితోబాటు సభ్యులు కూడా భగవదారాధనామగ్నమానసులు కావలసి యుంటుంది.

### ఆధ్యాత్మిక పునరుద్ధరణ:

భారతవర్షంలో కళలు పునరుద్ధరింపబడినవి కాలు. ఆధ్యాత్మికతత్వము కేవలము సముద్ధరింపబడలేదు. కళాశీలియొక్క జీవితామధూతిని సాధించగాని సకలం నిజమైన కళాప్రయోజనం కాదేను. శ్రీకృష్ణుని దివ్యసందేశాన్ని ఆధ్యాత్మికతత్వాన్ని ప్రకటించగలిగితేగాని శ్రీకృష్ణ నాట్యం చేయలేము.

మనకిప్పుడు ఆశాజ్యోతి ఒక్కటే వున్నది. మనకు ముఖ్యంగా మన గ్రామసీమలలో వుండే సామాన్య పాటకజనులకు విశ్వాసం నశించలేదు. భారతవర్షంలో వుండే మహిళామణుల్లో ఆకలి మంది భారతదేశం యొక్క దివ్యానుభూతికి విముఖులు కాలేదు. భారతదేశంలో అనుభూతమును, సనాతనము అని లేదు. సర్వకాలాబాధితమైన, శాశ్వతమైన సత్యమొక్కటే వున్నది. ఈ దివ్యానుభూతిని సౌందర్యదృష్టి చేత పరిశీలించేయుటానికి భరతనాట్యం మిక్కిలి తోడ్పడుతుంది.

భారతదేశంయొక్క ఆత్మ ఏవిధంగానైతే, ఆధునిక ప్రపంచపు భౌతిక బంధాలనుండి విముక్తి గాంచుతున్నదో ఆదేవిధంగా కళలో కెల్ల ఉత్తమకళయైన భరతనాట్యం కూడ విశ్వాంకితత్వం బడయగలదు. భారతదేశవాసులు అవశ్యమైన తమ సంస్కృతిని ఏనాడు ఉద్ధరించుకుంటారో ఆనాడే భారతదేశంయొక్క వాస్తవమైన స్వాతంత్ర్యం సిద్ధించగలదు."

(అ. భా. ప్రాచ్య విజ్ఞాన పరిషత్తు నాట్య శాఖాధ్యక్షోపన్యాసము)

*



వాహినీవారి 'సుమంగలి'లో మాలతీ పాత్రధరించిన పార్వతమ్మ.

## స్టూడియో వార్తలు

### మాలతీ మాధవం:

మెట్రో పాలిటన్ పిక్చర్స్‌వారి "మాలతీ మాధవం" త్వరలో విడుదల కానున్నదను వార్త ఆంధ్రులకు పరమ సంతోషంగా వుండగలదు. కథావస్తువు భవభూతి మహాకవి రచించిన సంస్కృత మహాకావ్యము నుండి తీసుకోబడింది. దీన్ని రసవంతంగా ఫిలింకు అనుకూలీయంగా వుండేలాగు ప్రఖ్యాతి చెందిన ఆంధ్రకవి, ఆక్టరు విశ్వనాథ కవిరాజుగారు వ్రాశారు. ప్రొడ్యూసరు ఎవరంటేనా తమిళ, తెలుగు చిత్రాలు కంటేలోనూ దక్షిణ ఇండియాలో పేరుబడ్డ టి. యల్. థంకాగారు. డైరక్టరు సర్వవిషయములందును ఆరితేరిన, అపారానుభవము గల సి. పుల్లయ్యగారు. తారలు నేటి చిత్రసామ్రాజ్యమున దేదీప్యమానంగా వెలుగుచుండేవారు. ఇకను చిత్రం ఏలాగుంటుందో మీరే వూహించుకోండి.

**************************

## జాతీయ వారం.

ఏప్రెలు 6 మొదలు 13 వరకు.

కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన.

1940 ఏప్రెలు 6 వ తేది శనివారం మొదలు 13 వ తేది శనివారం వరకూ 8 రోజులు భారత దేశమంతటా మామూలుప్రకారం జాతీయవారం జరుపవలెను. ఖద్దరు మొదలైన గృహపరిశ్రమల వలన తప్ప మరి దేనివల్లను భారత జనసామాన్యానికి స్వరాజ్యం రాదు. ఈసంవత్సరం మళ్లీ సత్యాగ్రహం ప్రారంభమయ్యే సందర్భాలు కనపడుతున్నాయి గనుక గాంధిమహాత్ముని షరతులను నెరవేర్చేందుకు ప్రజలందరును నిర్మాణ కార్యక్రమాన్ని అత్యధికమైన దీక్షతో కొనసాగించవలెను అని అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి ఆచార్య కృపాలినీ గారు ప్రకటించారు.

**************************

## తిరుపతి ఆంధ్రులదే.

తిరుపతిలో అ. భా. ప్రాచ్యవిజ్ఞాన పరిషత్సంబంధ [illegible] జరిగిన ఆంధ్ర సారస్వత శాఖా సభా వేదికలో [illegible] శ్రీ [illegible] ఆంధ్ర క్షేత్రమని [illegible] గ్రంథాల్లో [illegible] వున్నదని [illegible] ప్రాచీనకాలాలలో ఆంధ్రరాష్ట్ర [illegible] అధికారం తేలగలవన్నారు.

## బిచ్చమెత్తి లక్షలు గడించుట.

బొంబాయినగరంలో కొందరు 12 యేండ్ల లోపు వయసుగల బాలాబాలికల బిడ్డలను తమ ఆధీనంలో వుంచుకుంటున్నారు. ఒక్కొక్కడు యజమానికి దినానికి రు 1 బిచ్చమెత్తి సంపాదించి యివ్వాలి. ఒకనివద్ద 12 మంది వున్నారు. ఇతనికి నెలకు నికరాదాయం రు 300.

12 యేండ్ల లోపువారు బొంబాయిలో 2 వేలమంది బిచ్చమెత్తడం వల్ల సంవత్సరంలో రు 7 లక్షల 50 వేలు సంపాదిస్తున్నారని తెలుస్తున్నది.

*

## వైస్రాయి వుద్యోగ పరిమితి పొడిగింపు.

వైస్రాయి లిన్లిత్‌గోగారి వుద్యోగ కాల పరిమితి ఎక్కువ చేయబడవచ్చునని ఆధారంగల వార్తలవల్ల తెలియవచ్చుచున్నది. యుద్ధానంతరం వరకు వీరే మనకు వైస్రాయిగా వుండవచ్చు.

*

వెస్టు వర్జీనియా దేశస్థురాలగు మిసెస్ ఎమ్మా గార్విన్ అనే 64 యేండ్ల యువతి 33 సం॥ యువకుని వివాహం చేసుకుంది.

*

రా. బ. వి. రఘునాథ రెడ్డిగారు తిరుపతి తిరుపతి దేవస్థానాధ్యక్షులుగ 24-3-40 తేదినుండి నియమింపబడినటుల ప్రభుత్వంవారు ప్రకటించిరి.

## "బారిస్టర్ పార్వతీశం"

మద్రాసు యునైటెడ్ ఆర్టిస్టువారు శ్రీ మక్కపాటి నరసింహ శాస్త్రిగారి "బారిస్టరు పార్వతీశం" (మొదటిభాగాన్ని) ఫిల్ము తీయబడునని, దీనికి శ్రీ ఆర్. ప్రకాష్‌గారు డైరెక్టరుగా వుంటారని తెలుస్తున్నది.

*

### ఇల్లాలు:

గతవారం పెండ్లి సీను షూటింగ్ పూర్తి చేశారు.

## బత్తా హెచ్చు కోరలేదు

### కాని మెంబరుబత్తా 1 అణా లేక 3 అణాలా అని ప్రభుత్వానికి వ్రాశాను

నెల్లూరు జిల్లా బోర్డు మెంబరు

నెన్నలకంటి గోపాలరావు జవాబు.

నేను బోర్డు మెంబర్ల బత్తా మైలుకు 0-3-0 మార్చమని ప్రభుత్వానికి వ్రాశినావన్నమాట నిజముగాదు. ఆయ్యవార్ల జీతములు 1-0-0 కి 0-1-0 వంతున తగ్గించమనిన్ని ఎడ్యుకేషన్ పన్ను 1-0-0 కి 0-0-2 వంతున హెచ్చు చేయమనిన్ని చర్చకు వచ్చినప్పుడు రైతులు ఇది వరకె పన్నులభారాల భరించలేకుండా వున్నారనిన్ని పన్నులు తగ్గించెదమని కాంగ్రెసువారు వాగ్దానము చేసియున్నారనిన్ని పన్ను హెచ్చించుట భావ్యముకాదనిన్ని పెద్దఆపీసర్ల జీతములు మెంబర్ల ప్రెశిడెంటుగారి బత్తాలు తగ్గించకుండా బీద అయ్యవార్ల జీతములు యీ యుద్ధకాలములో తగ్గించుట న్యాయముగాదనిన్ని నేను వాదించినాను. యీ విషయములో మెజారిటీ మెంబర్లు సాహాయపడనందున పన్నున్నూ జీతము కోత విధించబడినవి.

అప్పుడే ప్రెశిడెంటుగారి బత్తా సంవత్సరమునకు 2000 రూపాయలకంటె మించకూడదని రూల్సులో వున్నందుకు 2400 రూపాలు చేయమని కోరినారు. బీదరైతులకు అధనశిస్తువేస్తూ అయ్యవార్ల జీతములు కోస్తూ బత్తా హెచ్చుచేయ కోరడము భావ్యము కాదని మెంబర్లు ప్రెశిడెంటుగారున్నూ బత్తాలేకుండా పనిచేయవలెనని నేను ప్రాపోజుచేసినాను. అదిపీలుగాని యడల ఆయిన కర్చులు మటుకే తీసుకొనవలెనని కోరినాను. ప్రెశిడెంటుగారి బత్తా రోజుకు రు 5-0-0 లు అవసరములేదనిన్ని రు 2-0-0 లు వంతున తీసుకొనమనిన్ని రైలులో యింటరుమీడియేటు క్లాసు బత్తా తీసుకొనవలెననిన్ని చెప్పినాను. రోజుకు 5-0-0 లకు రేమాత్రము తగ్గినా తమకు గిట్టదని ప్రెశిడెంటుగారు చెప్పినారు. యిది న్యాయముగాదని నాతో అంతకుముందు చెప్పిన మెంబర్లుగూడా అసమ్మతిని తెలుపనందున బత్తా రు 2400-0-0 లు చేశినారు.

మెంబర్లు బోర్డుబత్తాలవల్ల లాభము పొందకూడదనే అభిప్రాయముతో ఉండినందువల్ల నేను యిదివరకు బత్తా తీసుకొనియుండలేదు.

మెంబర్ల బత్తాలు తగ్గించమని కోరినందుకు ఇప్పుడు బత్తా మైలుకు 0-1-0 అయినందున తగ్గించిన్నీ లాభములేదని ప్రెశిడెంటుగారు చెప్పినారు. మైలుకు 0-3-0 అని Go 55 11-7-1936 తేదిలో వున్నదని చూపినాను. వేరె కొత్త రూల్సువల్ల బత్తా తగ్గినదని వారు చెప్పినందున ఆ రూల్సు తెమ్మనగా వాటిలో గూడా 0-3-0 వుండినది. ప్రెశిడెంటుగారికి 0-8-0 బత్తా యుండగా మెంబర్లకు 0-1-0 యెందుకు చేసినారని అడుగగా శెక్రెటరిగారుగాని ప్రెశిడెంటుగారుగాని తగు సమాధానము చెప్పలేకపోయినారు. కనుక మెంబర్లుబత్తా యేరేటు ప్రకారము తీసుకొనవలెనో తెలుపమని పై అధికారులకు వ్రాసినానేగాని బత్తా 0-3-0 లు చేయమని వ్రాయలేదు.

చదువుకున్నవారు బోర్డులో వున్నయడల పై ప్రకారము ఆక్షేపణలు తప్పక వచ్చును. అటువంటివారు జాస్తిమంది వున్నయడల రైతుల పన్నువిషయములోగాని జీతాల Cut విషయములోగాని యిట్టి తీర్మానములు వుండియుండవు అని మీకే తెలుసును. నేను బత్తాకుగాని యితర స్వలాభమునకుగాని పేచీలు పెట్టినది లేనిది మీకే ఊహించవచ్చును.

ఎడ్యుకేషను సెస్సు విషయములో ముందుగా కాంగ్రెసుకమిటీలకు పంపి వారి అభిప్రాయము కనుక్కొనమని నేను సలహాయిచ్చినాను. అదే సలహా శ్రీ గోపాలరెడ్డిగారు గూడా యిచ్చినారు.

---

## నవ్వులు.

జి. పి. నాథన్ & జి. సి. రావు.

వాడు:- హోరె! చివరకువాళ్లు కాళ్ల చేరా నికొచ్చారురా.

వీడు:- కాళ్ళచేరానికా ఒక కాలెంత ఖరీదు?

★

(వీధిలోనుండి పరిగెత్తుకొచ్చి)

తమ్ముడు:- అన్నా! అన్నా! వీధిలో అమ్మొస్తుందిరా.

అన్న:- ఏమి అమ్మొస్తుందిరా?

★

వెంకన్న:- శివుడెంత దయామయుడో తెలుసా? తన్ను ప్రార్థించిన వారికంతా సిరి (విష్ణుభార్య) నిస్తున్నాడు.

సుబ్బన్న:- ఆ తెలును! అత్తసొత్తు అల్లుడుదానం చేసినట్లు పరాయోడి పెళ్లాన్నివ్వడానికేమొచ్చిందిలే! స్వంతంకాడికొస్తేగా రంగు బైటబడేది.

★

శాస్త్రిలు:- అబ్బాయీ! తమరి ధర్మవర మంటిరి గదా అచటరాజాగారి ధర్మశాల ఏమన్నా జరుగు తున్నదా?


రాను:- ఏమీ ఒక్క అంగుళంగూడా జరుగ లేదండి అక్కడే ఉంది.

★

వెంకమ్మ:- శెట్టిగారూ! ఈరవికగుడ్డ గజం ఎంతండి?

శెట్టి:- ఆ! ఎంతోలేదండి గజమంటే రెండు మూళ్లేగా!

---





వెలలు వెండికన్నను చాలాసరసము.

### "యపర్ శిల్వర్" & "శిల్వరెట్"

అను నూతన లోహముతో మనదేశములో తయారుకాబడు, టమ్లరు, తట్టలు, గిన్నెలు, గరిటలు, స్పూనులు వగైరా పలువిధములైన సామానులు మావద్ద విక్రయించబడును. యివి గిల్టుసామానులు కావు. వెండిలో సమానముగా వుపయోగపడు గ్యారంటి సామానులు

సోల్ యేజంట్సు:—

సి. వి. శేషగిరిరావు అండు సన్సు,

సంతపేట, :: :: నెల్లూరు.

## నెల్లూర్లో క్రొత్తహొటలు:

స్నానం, మంచి భోజనం, ఎంతమంది వచ్చినా హాయిగా పడుకొనే వసతి, గలదు—


విద్యార్థులకు సరసము, అవసరమైన వసతులు కలుగజేయబడును.

గోకుల విలాస్, యన్. ఆదిశేషయ్య,

83 దండువారివీధి, నెల్లూరు. ప్రొప్రయిటరు

### త్వరపడండి???

స్విజర్లండునుండి తాజాగా దిగిన పదివేలగడియారాలు



నెం 416 క్రోమియం కేసు రు. 5-10

నెం 417 గోల్డైట్ కేసు రు. 6-6

నెం 417 R రోల్డుగోల్డు 10 సం॥ జ్యూయల్డుమూవ్ మెంటు రు. 12-8




నెం 428 క్రోమియ కేసు రు. 9-0

నెం 430 రోల్డుగోల్డు 10 సం॥ రు. 15-0

### గొప్ప అవకాశము.

పాఠకులకు అమ్మబడుతున్నవి.



గుండ్రనిది లేక మెత్తగలది

నెం 401 క్రోమియం కేసు రు. 3-12

నెం. 402 గోల్డైట్ కేసు రు. 4-8

పోస్టేజి ప్యాకింగుకు 9 అణాలు అధికం

మిగతా వివరములు:—

మా 16 నెంబరు క్యాటలాగు కోరుడు.

(జాబులు ఆంగ్లమున మాత్రమే వ్రాయుడు)


BAPALAL & Co., (Z R)

*108, Abdul Rehman Street,*

**BOMBAY 3.**

### 1940 సం॥ తాజా దిగుమతి


గట్టిగానుండి సరియైన టైంచూపించు గడియారాలు



నెం 424 క్రోమియం కేసు రు. 7-8

నెం 425 గోల్డైట్ కేసు రు. 8-4

నెం 425 రోల్డుగోల్డు 10 సం॥ రు. 13-8



జనీవా మూవ్ మెంటు

నెం. 460 క్రోమియం కేసు రు. 10-8

నెం. 461 గోల్డైట్ కేసు రు. 12-0

నెం. 462 రోల్డుగోల్డు 10 సం॥ రు. 15-0

# భారతజాతి ఉండాలంటే అస్పృశ్యత పోవాలి.

## హరిజనదేవాలయ ప్రవేశ మహాసభ — నెల్లూరు.

24 తేదిన వుదయం పురమందిరాన మాజీ మంత్రి డాక్టరు రాజన్ గారధ్యక్షతన జరిగింది. బెజవాడ గోపాలురెడ్డి, తిక్కవరపు రామిరెడ్డి, ఓరుగంటి వెంకటసుబ్బయ్య, బేలూరు సుబ్బరామిరెడ్డి గారలు సభకు వచ్చియుండిరి. హరిజన్ హాస్టలు బాలబాలికల ప్రార్థనలతో సభ ప్రారంభమైంది. అన్నదాత ఆదినారాయణయ్య గారు ప్రారంభోపన్యాసంలో దేశం, సంఘం, మతం అభివృద్ధికొరకు అస్పృశ్యత తొలగవాలనిరి. డాక్టరు రాజన్ గారు దీర్ఘోపన్యాసం గావించారు.

### ఉపన్యాససారాంశం.

అస్పృశ్యతతొలగిన హిందువులు ఇతరమతాలు స్వీకరించుట ఆగిపోగలదు. హరిజనులకు దేవాలయ ప్రవేశం యిచ్చిన అర్చకులకు యెక్కువ ఆదాయంకూడ రాగలదు. మధుర దేవాలయంలో హరిజనప్రవేశం కలిగించిన తరువాత దేవాలయానికి వచ్చువారిసంఖ్య అధికమైనది.

హరిజనులను దేవాలయాల్లోనికి రానివ్వకుండడం హిందూమతానికి పెద్దదెబ్బ.

దేవాలయంవల్ల సాంఘిక లాభంకూడావుంది. శ్రీ రంగం దేవాలయానికి కేవలం పూజకేగాక సాంఘిక లాభాలకుకూడా వెళ్లేవారు దేవునికి నైవేద్యమిచ్చే ఆవుపాలు బీదపిల్లకాయలకు ఇచ్చేవారు. జీతాలు రొఖంగా లేక వస్తురూపంగా యిచ్చేవారు. శుభఅశుభ కార్యాలన్ని దేవాలయానికి సంబంధించివుండేవి. కాని నేడు యీ ఆదర్శాలుపోయి నీచదశకు వచ్చినాయి. రాజకీయ స్వాతంత్ర్యం పోయినటులనే ఇతర స్వాతంత్ర్యంకూడా పోయింది.

అస్పృశ్యత ఒక హిందూమతం లోనేగాక అన్ని మతాల్లోకి ప్రాకింది. భారతజాతి వుండాలంటే అస్పృశ్యత తొలగాలి. దీనికి దేవాలయ ప్రవేశం అవసరం. దీనికై క్రొత్త దేవళాలు కట్టితే లాభంలేదు. అనాదిగా వుండి, విశేషజనం పోతుండే గొప్ప దేవళాలను వారికి తెరివాలి.

ఉత్తమజాతులలో మాంసాహారులు, తాగుబోతులగువారికి ప్రవేశమున్నపుడు, హరిజనులు రాకూడదని యీ కారణాలు అడ్డుపెట్టడం అక్రమం.

తిరువాన్కూరులో దేవాలయ ప్రవేశం జరిగి ప్రజల్లో నూతన చైతన్యం కలిగింది. మధుర, పలినిదేవాలయాలు తెరువబడినాయి. ప్రజలందరు సుముఖంగా వున్నారు. 5 ఏండ్లక్రితం ప్రజాభిప్రాయం మధురలో కనుగొనగా 100-కి 85 మంది హరిజన ప్రవేశానికి అనుకూలంగా ఓటిచ్చారు. దేవాలయ ధర్మకర్తల ఎన్నికకూడ ఈ ప్రశ్నమీదనే జరిగి, జయించారు.

ఈ వుద్యమం ప్రజల అభిమానంమీదనే జరగాలి. విశేషజనం ప్రతికూలంగా వుండే ప్రదేశంలో నిర్బంధం జేయకూడదు. మొట్టమొదట ఒక్కడు దృఢమైన అభిప్రాయంతో పనిచేస్తే చాలు. మధురలో మొదట ఆరంభించినది ప్లీడరు వైద్యనాథయ్యరు. కాబట్టి యువకులు కొందరు జట్లులుగా బయలుదేరి గడపగడపకుపోయి ప్రచారంచేసి హృదయపరివర్తనం కలిగించాలి.

ఉత్తమ తరగతులవారిని దేవాలయాలకు రాకుండా నిషేధించి నష్టంలేదుగాని హరిజనులను నిషేధించుటవలన ప్రమాద పరిస్థితులు యేర్పడగలవు.

రాజన్ గారి అధ్యక్షోపన్యాసం తరువాత శ్రీ బండిమల్లి నల్లయ్యశాస్త్రిగారు ఉపన్యసించారు.

—

## 12-వ ఆర్యవైశ్య మహిళా మహాసభ.

పైమహాసభ మద్రాసున ఏప్రెల్ 12, 13, 14 తేదులలో జరుగును. అధ్యక్షులు పొదర్తి సుందరమ్మ గారు (బెజవాడ) ప్రారంభకులు కోటికలపూడి లక్ష్మీకాంతమ్మగారు (బాపట్ల) ఆహ్వానసంఘాధ్యక్షురాలు కర్నపాటిచంద్రమ్మ గారు.

## నెల్లూరు మున్సిపల్ వర్కర్సు యూనియన్ తీర్మానాలు

17-3-40 తేదిన శ్రీ యం. హనుమంతరావు గారధ్యక్షతన జరిగిన పై సంఘ సమావేశంలో క్రింది తీర్మానాలు గావించబడ్డాయి.

(1) నౌకరులకు రు 100 కి 15 యుద్ధ అలవెన్సు యివ్వాలి (2) 13-11-39 రాజీని మునిసిపాలిటి వెంటనే అమలుజరపాలి (3) 17-4-39 తేది శ్రీ జిల్లా కలెక్టరువారివద్ద జరిగిన నిర్ణయ ప్రకారం లారీని పెట్టకుండుట అక్రమం (4) 2 సం॥ సర్వీసు గలవారికికూడా రు 12 తక్కువలేకుండా యివ్వాలి (5) స్త్రీలకిచ్చే మెటర్నిటీ అలవెన్సును సరిగ్గా యివ్వాలి (6) ఎవరైనా జబ్బుపడినపుడు వారిబిడ్డలకు బంధువులకు వుద్యోగ మివ్వాలి అని తీర్మానించారు. కార్యదర్శి రాజీనామా అంగీకరించారు. బొంబాయి సమ్మెపట్ల సానుభూతి వెల్లడించారు.

—

## కళాకుంజము

కళాకుంజము తృతీయ సమావేశపు సభ 17 తేది గ్రంథాలయ భవనమందు జరిగింది. అధ్యక్షులు శ్రీసరసకవి మోచర్ల రామకృష్ణయ్య గారు. ప్రధానోపన్యాసకులు ముప్పిరాల వెంకటనారాయణశర్మ గారు. కవి - కవిత్వము చర్చనీయాంశము. సభకు ఆంధ్ర భాషాభిమానులెల్ల రొకింత దయయుంచి ప్రతిసభకు నరుదెంచుచు సభ చర్చలలో పాల్గొనుచు, కళాకుంజము నభివృద్ధికిం దెచ్చి ఆంధ్రమాతకు తమ ఋణము దీర్చుకొందురని ఆశయము.

సోమయాజుల వెంకట శేషయ్య,
ప్రధాన కార్యదర్శి.

—

## యుద్ధలాభముల బిల్లులోమార్పు

ఈబిల్లులో మొదట రు 20 వేలులోపు లాభములకు పన్నుండదని వుండింది. సెలక్టు కమిటీవారు రు 30 వేల వరకుండ కూడదని సవరించారు భారత శాసనసభలో 36 వేలలోపు లాభాలకు పన్నుండ కూడదని ప్యాసయింది.

★

## ఏలూరు నీటిఎద్దడి.

కృష్ణ కాలువ మామూలుకన్న సుమారు 1½ నెలముందుగా మూయుట వలన కలుగనున్న నీటియెద్దడిని తొలగించుటకై గోదావరి కాలువలో నుండి కృష్ణకాలువలోనికి నీరును పంపుచేయించవలెనని ఏలూరు మున్సిపల్ కౌన్సిలువారు తీర్మానించారు.

★

## జయపూరు సలహాబోర్డు

ప్రజాప్రాముఖ్యమగు విషయాల్లో సలహానిచ్చుటకు జయపూరు సంస్థానాధీశుడు అడ్వయిజరీ బోర్డు నొకదానిని యేర్పాటు చేశాడు. మొత్తం 48 సభ్యుల్లో 35 గురు అనధికారులు. వర్తకులకు, రైతులకు విశిష్టవృత్తుల వారికి, మునిసిపాలిటీలకు, మతసంస్థలకు ప్రాతినిధ్యమున్నది.

★

## వెంకటగిరి చేనేత కార్మికుల సమ్మె

షావుకార్లు హెచ్చు కూలీలను యివ్వ నిరాకరించినందున వెంకటగిరి చేనేత కార్మికులు 200 మంది యీనెల తే 16 ది నుండి సమ్మె చేయుచున్నారని తెలియుచున్నది.

★

నెల్లూరుమండల ప్రాథమిక విద్యాసంఘ 15 వ మహాసభ తే 7-4-40 దీన కావలిబోర్డు హైస్కూలులో జరుగును.


—





శ్రీ కృష్ణాశ్రమం.

స్థాపితం 1930



కుష్టురోగులకు వరప్రసాదము
డాక్టర్ యం సుబ్బారెడ్డిగారి గ్యారంటీ మందులనే వాడుడు,

వివరములకు:—
రెడ్డి & కో గోపాలపురం పోస్టు తూ. గో
బ్రాంచీలు:— (1) నాస్త్రేరు ఆర్ యస్ పోస్టు
(2) గాంధినగరం- బెజవాడ.

## ఉన్మాదము లేక పిచ్చి!

అన్నిరకముల పిచ్చిలను మొదలంట నిర్మూలించుటలో "ఉన్మాద గజకేసరి" సాటిలేనిదని పెక్కురచే కొనియాడ బడుచున్నది. 5 రకముల మందులు, నెలకు రూ 8 మాత్రమే. పోస్టేజి వేరు. ఆర్డరుతో రూ 2/ అడ్వాన్సు బంపుము రైల్వేయడ్రసు తప్పక తెలుపవలెను క్యాటలాగు ఫ్రీ. ప్రతియూర యేజంట్లు కావలెను. వివరాలకు నేడే కార్డు వ్రాయండి.

ఉన్మాద గజకేసరి కుటీరము.
చెయ్యేరు. తూ. గోదావరిజిల్లా.

## నమ్మకమైన నగల వర్తకులు
## గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

నమ్మకమగు బంగారు, వెండి నగల వర్తకులు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును

### కుష్టు బొల్లి : వగైరా

కుష్టు, బొల్లి, మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగుకు లిఖించుడి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు: జి. వి. రెడ్డి, గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా,

| గ్యారంటీ బహుమానాలు | రు 38250<br>17 బహుమానములు ఇవ్వబడును | నెం. 13 |
|---|---|---|

అడ్డంగావుండేగీతలలో మొదటిరెండుఅంకెలుఆన్సరుకు సరిపోయినవారికి రు 5లు యివ్వబడును.

ఏ ఒక్క వరుసగాని ఆన్సరుతో సరిపోయినవారికి ఒక్కొక్కరికి రు 20 లు ప్రత్యేకించబడినవి. అడ్డంగావుండే మొదటి రెండువరుసలు సరిగ్గా వుండువారికి రు 200 లు గ్యారంటీగా యివ్వబడును. అత్యధిక చతురములు పంపువారికి రు 200 లు ప్రత్యేకించబడినవి.

చతురములో 2 మొదలు 17 వరకు గల సంఖ్యలను అడ్డంగాగాని, నిలువుగాగాని, మూలగాగాని వేసి కూడినచో 38½ రావలెను. ఒకసారి వాడినసంఖ్య మరల ఉపయోగించరాదు. చతురములు పంపుటకు ఆఖరురోజు 10—4—40. ఫలితములు ప్రకటించు రోజు 20—4—40. ప్రవేశరుసుము ఒకచతురమునకు రు 1; 3 చతురములకు రు 2 లు; ప్రతి 8 చతురములకు రు 5 లు.

రూల్సు:— పైన తెల్పిన రేటుప్రకారం కాగితముమీద ఎన్నిచతురములైనా వేసి పంపవచ్చును. పైకం మణిఆర్డరు ద్వారాగాని పోస్టలుఆర్డరు ద్వారాగాని పంపవచ్చును. రూలునుబట్టి బహుమతులు మారుచుండును. బొంబాయి సుప్రసిద్ధ బ్యాంకులో డిపాజిట్టు చేయబడిన ఆన్సరుకు సరిపోయిన ప్రతివానికి రు 2250 లు గ్యారంటీగా యివ్వబడును. ఫలితముల కొరకు మీ అడ్రసువ్రాసి పోస్టుబిళ్ల అంటించిన కవరును మీ చతురములతో కూడా పంపుడు. మా నేరు తీర్పు న్యాయమైనదిగాను చట్టబద్ధమైనదిగాను వుండును.

నె 43 సంఖ్య చతుర ఫలితము. మీచతురములను, పైకములను క్రింది అడ్రసుకుపంపుడు:

| | | | | |
|---|---|---|---|---|
| 1 వరుస | 6, | 14, | 7, | 15, |
| 2 ,, | 16, | 8, | 13, | 5, |
| 3 ,, | 9, | 3, | 18, | 12, |
| 4 ,, | 11, | 17, | 4, | 10, |

మేనేజరు;
ప్రెసిడెన్సి కమర్షియల్ సిండికేట్
ముంబదేవి. బొంబాయి 2.

* శ్రీ గురజాడ సుబ్బారావుగారి అధ్వర్యమున తయారయినది *

భవాని వారి చండిక

స్వాతంత్ర్యపిపాస, సామ్రాజ్యకాంక్ష, భర్తృప్రేమ, మూర్తీభవించిన చండిక

ఆశయాలు

వీటిని సాధించడానికి ఎంతటి ఘోర కార్యాలు చేసిందో చూడండి.

ఆంధ్రదేశమందలి పన్నెండు కేంద్రాలలో

ఏప్రియల్ 12 వ తేదీన

6-25 నిముసములకు విడుదలగాబోతూంది.

తారాగణం:

శ్రీ కన్నాంబ. లలితాదేవి, వై. రాజు, గగ్గయ్య, రాఘవాచారి, చంద్రమౌళి! ఆరణి మొదలగువారు—

| | |
|---|---|
| దుర్గాకళా మందిరం | బెజవాడ |
| సత్యనారాయణ టాకీసు | తెనాలి |
| సరస్వతి టాకీసు | గుంటూరు |
| రామకృష్ణ టాకీసు | ఏలూరు |
| బృందావన టాకీసు | బందరు |
| రాజేశ్వరీ టాకీసు | సికింద్రాబాద్ |
| హనుమాన్ పిక్చెరు పాలెస్ | రాజమండ్రి |
| క్రౌన్ టాకీసు | కాకినాడ |
| శ్రీకృష్ణ సినిమా | విజయనగరం |
| వినాయక సినిమా | నెల్లూరు |
| పూర్ణా థియేటరు | విశాఖపట్టణం |
| సాగర్ టాకీసు | బెంగుళూరు |

ప్రొడ్యూసర్సు:

భవానీ పిక్చరుస్,

5, డాక్టర్ నాయర్ రోడ్, మాంబలం, మద్రాసు.

డిస్ట్రిబ్యూటర్స్:

సరస్వతీ టాకీస్ లిమిటెడ్,

బెజవాడ.





## 'టైమ్సు' పత్రిక ధోరణి

ఇంగ్లీషువారి అంతర్యాణి యగు "టైమ్సు" పత్రిక యీవారంలో భారతీయ రాజ్యాంగ వివాదంమీద సంపాదకీయం వ్రాసి ముస్లింలీగు అభిప్రాయాలను సులభంగా త్రోసివేయడానికి వీలులేదనీ, మైనారిటీ స్థితిని బలవంతంగా ప్రతిఘటిస్తే ఇండియా ఏకీభావం అతరించిపోతుందనీ, భారతీయు లందరును ఏకాభిప్రాయానికి వస్తే కేఇండియాకు రాజ్యాంగం యేర్పడు తుందనీ, అప్పుడే ముస్లింలు ఇండియా అంతటా లెక్కలేని "అల్ స్టర్"లు నెలకొల్పాలంటున్నారనీ, వైస్రాయి ప్రకటనను గురించి కాంగ్రెసు మరో సారి ఆలోచించాలని వ్రాసింది. దీనివల్ల ముస్లింలీగుకు మరికొంత హుషార్ యిచ్చినట్లయింది. విభజించి పరిపాలన సాగించాలనే పద్ధతిని బలపరిచే పత్రిక యీవిధంగా వ్రాయడంలో ఆశ్చర్యం ఏమీలేదు.

— —

తెనాలి తాలూకా కొల్లూరుఫిర్కా రైతు మహాసభ 24 తేదీన కొల్లూరులో శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ గారధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ నిర్మాణ విధానాన్ని ఖండిస్తూ తీర్మానం గావించారు.

★

రాష్ట్ర కాంగ్రెసు కమిటీలు నిర్వహిస్తున్న పనులనుగురించి రెండువారాలకొకసారి అఖిల భారత కాంగ్రెసు కమిటీకి రిపోర్టు చేస్తుండాలని. అ.భా.కాంగ్రెసుకార్యదర్శి సర్క్యులరు పంపినారు.

★

పిఠాపురం దివాను శ్రీ కె. వెంకట సుబ్బారావు నాయుడుగారు 21 తేదీన మద్రాసులో దివంగతులైరి.

★

మణిపూర్ సంస్థానం ప్రజానాయకులు అత్యవసరంగా రాజద్రోహ నేరమును మోపి యున్నాడని మూడేండ్లు కఠిన శిక్ష విధించిరి.

★

మైసూరు సంస్థానంలోని న్యాయవాదులు కొందరు నేతలను ఆహ్వానించి తీర్మానించి తిరిగించారు.

★

# నెల్లూరు స్వదేశీ వ్యవసాయ ప్రదర్శనం

నెల్లూరు రంగనాథస్వామి బ్రహ్మోత్సవ సమయంలో నెల్లూరు జిల్లాబోర్డు, మునిసిపాలిటీ వారిచే కండాడివారి తోటలో 23 తేదీ నుండి 27 తేదీ వరకు యేర్పాటుచేయబడిన స్వదేశీ, వ్యవసాయక, పశు ప్రదర్శనాన్ని 23 తేది ఉదయం మాజీమంత్రి డాక్టరు రాజన్ గారిచేత తెరువబడింది. రాజన్ గారు ప్రారంభోత్సవం గావిస్తూ గావించిన వుపన్యాసంలో యిటుల తెలిపిరి.

యుద్ధసమయంలో స్వదేశీవస్తు అభివృద్ధి గను నించాలి. యుద్ధంవల్ల మనకు కావలసిన అనేక యంత్రాలు, యంత్రసామానులు రావడం నిలచిపోయే పరిస్థితులు యేర్పడి, యంత్రాలు మూసివేయవలసిన పరిస్థితులు రావచ్చును. అలాంటప్పుడు విదేశీగుడ్డలు, మిల్లుగుడ్డలు కట్టేవారి గతేమి? దిగంబరులు కావలసివుంటుంది. కాబట్టి మనకవసరమైన వస్తువులను మనమే తయారుచేసుకోడానికి ఎప్పుడూ సిద్ధంగావుండాలి. ఆహారాన్ని ఏ విధంగా విదేశాలనుండి తెప్పించుకోకుండా, మనయింటిలోనే తయారు చేసుకుంటూన్నామో, ఆదేవిధంగా గుడ్డనుకూడా వుత్పత్తి చేసుకోవాలి. ఇది యంత్రాలకు పోటీగా చేస్తున్నామని అనుకోకూడదు.

మన దేశంలో రాట్నాలు అనేకమున్నాయి. సులభంగా వుపయోగించవచ్చు. చేతిమగ్గాల పరిశ్రమ మన దేశంలో నశించలేదు. కాని ఖద్దరు ఖరీదెంత అని యోచించరాదు. విషయంపూర్తిగా ఆలోచిస్తే ఖద్దరు అన్నిటికన్నా చౌక! దీనికిచ్చేడబ్బులో ప్రతి దమ్మిడీ దేశీయ పేదవానికి పోతుంది. యంత్రాల గుడ్డలకు వెచ్చించే డబ్బులో విశేషం విదేశాలకు పోతుంది. ఇందువల్ల కాంగ్రెసు మంత్రులు ఖద్దరును ప్రోత్సహించాలని మిల్లుగుడ్డలమీద పన్నువిధించారు. ఈపన్నువలన వచ్చినడబ్బును ఖద్దరు తయారుచేసే వారికి వుచితంగాయిచ్చారు. ఈ పన్ను దరిద్రుల సౌకర్యం కోసం ఉద్దేశింపబడింది కాబట్టి అనుచితం అనరాదు.

రాంఘరు కాంగ్రెసులో గాంధీజీ ఉపన్యసిస్తూ స్వాతంత్ర్య సంపాదనకు చర్కావుద్యమం సాగించాలన్నాడు.

అహింసా అవలంబకులు వారివేషం గరిద్రులకు ఆహారం యిచ్చేవిధంగా వుంచుకోవాలి. యంత్రాలవలన వుత్పత్తి అధికంగా జరుగుతుంది. అలాజరక్కపోతే సాహుకారులన్నే మింగివేస్తాయి. ఈ అధిక వుత్పత్తికి మార్కెట్టు సంపాదించుకోవాలి. దీనివల్ల యుద్ధాలు బయలుదేరుతాయి.

నేడు మానవుడు యంత్రానికి బానిస అయినాడు. మరలమానవత్వం పొందాలంటే చేతిపరిశ్రమవల్ల దేశం అధికంగా అభివృద్ధి చెందగలదు.

★

ప్రదర్శనానికి వివిధజిల్లాలనుండి వస్తువులు వచ్చాయి. కోడంబాకం హరిజన ఇండస్ట్రియల్ స్కూలువారి కొయ్యసామానులు, చేతితో తయారుచేసిన కాగితం, ప. గోదావరి కోడూరు గ్రామంలో తాటిచేవతో తయారుచేసిన చేతికర్రలు, బందరునుండి వచ్చిన ఖద్దరు ఆకర్షణంగా వుండినాయి.

ఇంకను పూర్వపు ప్రదర్శనాలవలె గాక యీసారి టిక్కెట్లు పద్ధతి ప్రవేశ పెట్టబడి మాలిన ఫక్కీ(?)లో త్రొక్కింది. 23 తేది శ్రీ సి. యస్. కృష్ణ అయ్యరుగారి గాత్రకచ్చేరి, 24 తేదీన మాస్టరు టి. ఆర్. సింగంగారి ఫ్లూటు కచ్చేరి జరిగింది. 25, 26 తేదులలో బాలికలకు సంగీతపోటీ పరీక్ష జరిగినాయి, మొత్తం 32 మంది బాలికలు పాల్గొన్నారు. 26, 27 తేదులలో శ్రీ బి. నరసింహారావుగారు భరత నాట్యంచేత ప్రేక్షకులను తన్మయుల జేశాడు.

★

25 తేదీన మంచిపశువులు తెచ్చినవారికి జిల్లా జడ్జి ఇ. ఇ. మ్యాక్ దొరగారిచే బహుమతులివ్వబడినాయి. ఈసందర్భమున మ్యాక్ దొరగారు మాట్లాడుచూ పశుపోషణ భారతదేశానికి ఒక గొప్ప దేశీయ పరిశ్రమ అనియు, ఆరోగ్యంగా లేని పశువులను అనేకం వుంచుకోవడానికన్నా ఆరోగ్యం కలవాటిని కొద్దిగా వుంచుకోడం మంచిదనియు, పశు అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపిరి.

★

27 తేదీన సంగీతపోటీలో గెలుపొందిన బాలికలకు బహుమతులు, ప్రదర్శనానికి వచ్చిన అంగడివారలకు సర్టిఫికెట్లు జిల్లాజడ్జి మ్యాక్ దొరగారి సతీమణిగారిచే ఇవ్వబడినాయి. సభకు ఎగ్జిబిషన్ కమిటీ అధ్యక్షులు బెజవాడ గోపాలురెడ్డిగారు అధ్యక్షత వహించారు. గోపాలురెడ్డిగారు ఉపన్యసిస్తూ ప్రతి భారతీయుడును స్వదేశీ వస్తువులే కొనుటకు దీక్ష వూనవలసినదిగా వుద్బోధించారు. సభకు జిల్లాజడ్జి మ్యాక్ దొరగారును, జిల్లా కలెక్టరు గాన్ దొరగారునుకూడ వచ్చియుండిరి.

ప్రతిరోజూ ప్రజలు స్త్రీలు, పురుషులు విశేషంగా వచ్చుటచేత ప్రదర్శనం అనుకొన్న దానికంటే అతిజయప్రదంగా జరిగింది.

—స్వ. విలేఖరి.

## మాజీమంత్రి యాకుబు హసన్ నిర్యాణము

మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గంలో వుండిన మౌలానా యాకుబ్ హసను సేటుగారు 23 తేదిన హృదయ చలనం ఆగిపోయినందున దివంగతులైరి. గొప్పదేశభక్తుడు, విద్వాంసుడు, హిందూ మస్లిం ఐక్యతకు జీవితాన్ని అర్పించిన త్యాగశీలుడు.

ఈయన రెండుసారులు జైలు శిక్షపొందినాడు. 1921 లో ముస్లిములకు అహింసనుగురించి కాలికట్ వుపన్యసించబోగా 144 సెక్షను నోటీసు జారిచేశారు. ఈఆజ్ఞను ఉల్లంఘించడానికి ఈయన వుద్దేశించినటుల అధికారులు తెలుసుకొని సత్ప్రవర్తనకు పూచీకోరగా నిరాకరించినందున 3 నెలలు జైలుకుపంపారు. విడుదలైన తరువాత తంజావూరులో జరిగిన మద్రాసురాష్ట్ర రాజకీయ సమావేశ అధ్యక్షతవహించి గావించిన ఉపన్యాసానికి 124 ఏ. సెక్షనుక్రింద 2 యేండ్లు జైలుకు పంపారు. కాలపరిమితికి 6 నెలలు ముందుగా విడుదల చేశారు.

## ఆంధ్రనాటక కళాపరిషత్తు

ఏప్రెలు 5 తేదినుండి హిందూపురంలో జరుగును. అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు.

### ప్రదర్శనాలు

5 తేది: (1) శ్రీమతి జి. ద్వారకా బాయిగారి ఫిడేలు, యన్. వి. పార్థసారథిగారిచే (2) కూచిపూడివారి భరతనాట్యము, (3) నెల్లూరు లలితకళా సంఘంవారి మీరాబాయి నాటక ప్రదర్శనం.

6 తేది యస్. సుశీలాబాయిగారి వీణ (2) నిండమూరి అనసూయ, సీతాదేవిగార్ల భావగీతాలు (3) నెల్లూరు ఫణి డాక్టరు శ్రీ వి. చంద్రశేఖరంగారి ప్రదర్శనాలు (4) రాయలసీమ అమెచ్యూర్సువారి "శ్రీ కృష్ణ దేవరాయవిజయము" నాటకము.

7 తేది (1) శ్రీనూంజులూరి కృష్ణరావు గారికి సన్మానం (2) వికట కవిగాన్నమ్బ్రహ్మణ్యంగారి హాస్యప్రదర్శనం (3) వెంకటగిరి అమెచ్యూర్సు నాటక సంఘంవారి "అహో" నాటకం (4) శ్రీతిరుమలరాయని నాట్యమండలివారి వీధినాటకం (5) పెనుమత్స సుందరరాం ఖద్దేటరువారి "వ్యవసాయదాగ్" నాటకం.

పై ప్రదర్శనాలుగాక 25 మంది ఉపన్యాసాలు గలవు.

## వెటరినరీ డాక్టర్లు

పశువులకు నడవ శక్తిలేకుండా పంటువడకేయు కీళ్లవాయువు మొదలైన వ్యాధులు వచ్చినప్పుడు వెటర్నరీ డాక్టరు దగ్గరా వుద్యోగులను మేము యింటికివద్దకువచ్చి పశువును చికిత్స చేయవలసినదిగా కోరగా వారు సదరు వ్యాధి గలిగిన పశువును మాయింటివద్దకు తీసుకొనివచ్చిన యెడల పరీక్షించి చికిత్సచేయుదుమని యింటికి వచ్చుట మావిధి కాదనియు, జవాబిచ్చుచున్నారు. మేము సదరు పశువు లేవలేకపట్టెయు, తిరుగలేనట్టియు స్థితియందున్నదని తెలుపగా అట్టిచో మీరు ప్రైవేటుగా మాకు కొంత చెల్లిచ్చే యెడల వచ్చి చికిత్సచేయుదుమని జవాబిచ్చుచున్నారు. ఇట్టి స్థితియందు బీద రైతులు క్షామదావస్థయందు సైతము యీటూరింగు వెటర్నరీ డాక్టర్లకు ప్రైవేటు ఫీజిచ్చి ఇంటికితీసుకపోయి చికిత్సచేయించుకొను శక్తి లేక వారి సేద్యపు పశువులను, పాడిపశువులను గోల్పోవుచున్నారు. కాబట్టి పైఅధికారులు ఆవసర వుత్తర్వులు గావించి యింటికివచ్చి యీ పశువులకు చికిత్స చేయునటుల వసతి కలిగించవలెను.

మద్దాలి పిచ్చయ్య.

## నూజవీడు వార్తలు.

నూజవీడు పెదచెర్వుకు యీ సంవత్సరం 2 గండ్లు పడినవి. యీ సంవత్సరమైనా బాగుచేయించకపోతే పైరు పండకపోవడమేగాకుండా ప్రజలకుకూడా నీటి యిబ్బంది ఏర్పడగలదు.

★

తోటపల్లి గ్రామంలో పాగాకు పైరుకు ఒక విషపుపురుగుబడి చెట్లు ఆకులన్నిటిని తినివేసినవట.

—స్వ. విలేకరి.

## నెల్లూరుజిల్లా వార్తలు

ఎండాకాలంలో విద్యార్థులు మధ్యాహ్నం ఇండ్లకు పోవడం చాలా కష్టంగా వుంటుంది గనుక ఏప్రెలు 1 వ తేది నుండి జూన్ ఆఖరు వరకును అన్ని జిల్లాబోర్డు పాఠశాలలు ఉ॥ 7 గం॥ నుండి పనిచేసి, మధ్యాహ్నం మూసివేయబడునటుల చేయడం అవసరంఅని కొడవలూరువిద్యార్థిపోషకసంఘాధ్యక్షుడు వ్రాయుచున్నాడు.

★

ఈ నెల 14 తేదిన సా॥ 6 గం॥ వెంకటగిరి టవున్ రైతుప్రజా సంఘ కమిటీ ఆధ్వర్యం క్రింద రఘుందాసుగారి కొద్ది కామ్రేడ్ జయప్రకాశ్ నారాయణ అరెస్టుకూర్చి కామ్రేడ్ శీరం రామనాథంగారి నిర్బంధ జరిపి ప్రభుత్వమువారి నిరంకుశ విధానమును ఖండించిరి.

★

గండవరం దేవస్థానం వాహనాలు చెడిపోయి ప్రతిసంవత్సరం రిపేరుచేయించుకోవలసి వుండగా, వాటిని బాగుచేయించుకో దానికి పూనుకోకుండా, ప్రతిసంవత్సరం మేళగాంఢ్రను విశేషంగా డబ్బు ఖర్చుపెట్టడం కాకుండెదని ఈవాహనాల పని పూర్తి అనువరకును మేళగాంఢ్రను విరమించడం మంచిదని ఒక భక్తుడు వ్రాయుచున్నాడు.

★

నెల్లూరు తిప్పరాజువారి సత్రంవద్ద 26 తేదిన శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్య యం. యల్. ఏ. గారధ్యక్షతన సభజరిగి మద్రాసు మాజీమంత్రి యాకుబ్ హుసేన్ గారి మరణానికి సానుభూతి చూపిరి.

## మళ్లీ పెళ్లి.

ఫలింకథకాదు. నిజంగా జరిగిన విషయమట. 1940 సంవత్సరము మార్చి నెలలో నెల్లూరులో ఒక సంపన్న గృహస్థుడు, విద్యావంతుడు, గవర్నమెంటులో మామూలైన వుద్యోగస్థుడు, వయస్సు షుమారు 85 సంవత్సరములు గల యువకుడు, యిద్దరు మగబిడ్డల తండ్రి, తన భార్య కండ్లకు కొద్దిపాటి జబ్బుఅనే వ్యాజంమీద భిన్నమైన అంతర్జాతిలో సమావ్పించిన ఒక విధవకన్యకామణిని శుభ్రప్రదంగా, చిట్టగుంట కొండమీద లక్ష్మీనృసింహస్వామివారి సన్నిధానంలో కన్యాదాత వినుద్యోగిబాధ నివారించి పాణిగ్రహణం చేసికొన్నాడట.

ఇది నిజమేనా?

రిపోర్టర్.

బొంబాయిలో సమ్మె కార్మికులను అరెస్టు చేస్తున్నందుకు అసమ్మతి తెలుపుటకై 500 మంది స్త్రీ కార్మికులు ఒకరోజు ఉపవాసం చేయ ప్రారంభించారు.

★

కక్షిదారు సొమ్ము రు 720 లను అక్రమంగా అపహరించినందుకు ప్లీడరు మహాలింగం అయ్యర్ గారి పేరును హైకోర్టువారు న్యాయవాదుల లిస్టులోకొట్టివేశారు.

★

యం. పి. ఉద్యోగులపన్ను బిల్లును వైస్రాయి అంగీకారం యివ్వలేదు.

★

ఒకరు కల్లును గ్రామఫోనులో దాచి బొంబాయిలోకి తెచ్చినందుకు పోలీసువారు కేసు పెట్టారు.

## రెండవ పేజీ కొరప.

1850 తర్వాత బెంగాలు బీహారులలో తిరుగుబాట్లు జరిగినవి. వీటిలో కొన్ని మంచికట్టుదిట్టాలతో జరిగినట్లు కనబడుతుంది. అయితే నిరంకుశ ప్రభుత్వపు సహాయముతో వీటిని జమీందారులు అణచివేశారని వేరె చెప్పనక్కరలేదు.

1875 లో పూనా, సతారా, అహ్మదునగర్, షోలాపూర్లలో రైతులు పల్లెటూళ్ల సాహుకార్లపై తిరగబడ్డారు. ఈ సందర్భాలన్నిటిలో అకౌంట్ల పుస్తకాలను తణఖాలను తగులబెట్టివేసిన విషయం గుర్తించాలి.

19 వ శతాబ్దం పొడుగునా జరిగిన తిరుగుబాట్లు రైతుల హృదయాలలోని విప్లవాగ్నికి నిదర్శనాలు. అయితే అదిఉన్నట్లు రైతులకే తెలియదు. తమకు జరిగిన బాధలూ, అన్యాయాలు వారిచే అలా తిరగబడేటట్లు చేశాయి.

ఇటీవల 20 వ శతాబ్దంలోకూడా తిరుగుబాట్లు జరిగాయి. వీటిలో ముఖ్యమైనవి. 1921 లోని మోప్లా ఉద్యమం, 1930_31 లోని బర్మా కొట్లాటలు.

అయితే ఈ ఉద్యమాలన్నిటికీ గొప్ప లోపం ఏమిటంటే సరియైన కట్టుదిట్టాలు. వర్గచైతన్యం గల నాయకత్వమూ లేకపోవడం, ఇవి అక్కడక్కడ అప్పుడప్పుడు జరగడంవల్ల సులువుగా అణగద్రొక్కడానికి వీలైంది.

### పరిష్కార సాధనలు.

రైతు సమస్య పరిష్కరించడానికి కొన్ని కార్యక్రమాలు ఇటీవల బయలుదేరాయి. యివి యేమాత్రం ఉపయోగకరమైనవో ఆలోచిద్దాం.

సరకులవంట హెచ్చడానికి బ్రిటిషు ప్రభుత్వం కొన్ని పద్ధతులు ప్రవేశపెట్టిందని యింతకుముందు తెలియజేశాను. బ్రిటిషు సరకులు యిండియాలో చలామణీ కావడానికి సానుకూలత కోసమే ఈపనులు జరిగాయి. అహక్కులు మార్చనంతకాలం ఉత్పత్తి పద్ధతులు అభివృద్ధి చెంది లాభంలేదు. భూమికి ఎవరు హక్కుదారుడన్న విషయం ఆలోచించదలచుకోలేదని అగ్రికల్చరల్ రాయల్ కమీషన్ ప్రకటించింది. అనగా తాను స్థాపించి ప్రోత్సహించిన భూస్వాములతో బ్రిటిషు సామ్రాజ్యవాదం జోక్యం పెట్టుకోదన్న మాట. భూమిహక్కు స్థిరంగా నిర్ణీతం కాకపోతే యెంతమంచి వుత్పత్తి సాధనలు జరిగినా లాభంలేదు.

కాబట్టి స్వప్రయోజనానికైనా సామ్రాజ్యవాదం రైతుసమస్యను పరిష్కరించలేదు. పాతకాలపు జమీందార్లను తొలగించడం తనకేనష్టం సాహుకార్లమీద చర్యతీసుకుంటే వారితో సంబంధం వున్న తన వ్యాపారానికే దెబ్బ తగులుతుంది. ఇండియాలో పరిశ్రమలు నెలకొల్పితే తన దిగుమతులు సరఫరా కాజాలవు. అనగా రైతులకు క్షేమం కలిగించాలంటే ఏవుద్దేశంతో ఇండియాను బానిసతనంలో వుంచిందో ఆవుద్దేశం వదలుకోవాలి.

రైతుల హక్కులు విస్తరింపకేస్తే చట్టాలువేటినయినా జమీందారులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. అలాగే ధనదాతలూ వర్తకులూ రైతులకు అనుకూలంగా మార్పుజరగడం తమకే నష్టమని రైతుల కోరికలకు తోడ్పాటు చూపడంలేదు.

### జాతీయవాదుల వైఖరి.

అయితే యీ రైతు సమస్యపట్ల జాతీయవాదుల వైఖరి ఎలావుందో? యింతవరకు జాతీయోద్యమాన్ని బూర్జువా వర్గాలవారే నడిపించిన మాట నిజం. ఆధునిక యంత్ర పరిశ్రమలు నెలకొల్పడానికి బూర్జువా వర్గాలు మధ్య యుగపు పద్ధతులను పడగొట్టవలసి వచ్చింది. యూరప్‌లో యిది 18, 19 శతాబ్దాలలోనే జరిగింది. కాని సామ్రాజ్యవాదచ్ఛాయ క్రింద వున్న యిండియా చీనా, ఈజిప్టు మున్నగు దేశాలలో పారిశ్రామిక బూర్జువా వర్గం మెల్లగా అభివృద్ధిపొందింది. తన ప్రయోజనాలు, స్థిరపరచుకోవడానికి సామ్రాజ్య వర్గంతో పోరాడినా, వీరు ఆస్థి హక్కులు సమూలంగా తారుమారు కావడానికి ఒప్పుకోరు. అందుకే వీరు విద్యాభివృద్ధి, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, సహకార ఋణ సంఘాలు మొదలైన వాటికి ఒప్పుకుంటారుగాని జమీందారీ పద్ధతి పోవాలన్నా, రైతు ఋణాన్ని పూర్తిగారద్దుచేయాలన్నా ప్రతిఘటిస్తారు. కాని బూర్జువా వర్గాల పైనిచెప్పిన వ్యవసాయ కార్యక్రమం రైతుసమస్యను పరిష్కరించలేదు. గవర్నమెంటు ప్రతిపాదించిన సంస్కరణకంటే కొంత నయం.

### సామ్యవాదమే శరణ్యం-

మన దేశంలో వ్యావసాయిక సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించడానికి సామ్యవాదమే శరణ్యమని నొక్కి తెలుపుచున్నాను. భూములన్నిటిని సామ్యవాదసూత్రాల ప్రకారం పునర్నిర్మాణం చేస్తేనే రైతులకు క్షేమంఉంటుంది. రైతులమీద బ్రతికే వర్గాలు అంతరించిపోయి సామ్యవాదపద్ధతి నెలకొన్నప్పుడు పరిశ్రమలు అభివృద్ధిఅయి వ్యవసాయానికి అవసరమయిన కొత్తకొత్త యంత్రాలు తయారు చేయడానికి వీలుంటుంది.

అదృష్టవశాత్తూ ఇప్పుడు నేను చెప్పిన సామ్యవాద ఆశయాలు ఆచరణ సాధ్యంకావడానికి వీలులేకుండా సోవియటు రష్యాలో యివన్నీ ప్రత్యేకంగా కనబడుచున్నాయి. లక్షలకొలది రైతులకు విద్య, ఐశ్వర్యము ఇవ్వడమేగాక సోవియట్ రష్యా వివేకంతోను, శాస్త్రదృష్టితోను ఆర్థికవ్యవస్థను సరిదిద్దుకుంటే సంఘం సుఖంగాను న్యాయంగాను జీవించగలదని చూపడంలో ప్రపంచం అంతటికీ మార్గదర్శకమైంది.

### రాజకీయ పోరాటాలు

భారతజాతీయ పోరాటంలో కర్షకులు, కార్మికులు పాల్గొనాలి. స్వాతంత్ర్య సమరం రైతు క్షేమానికే జరగాలి. జమీందారీలను రద్దుచేయడం, పెట్టుబడి యుగానికి పూర్వపు పీడనపద్ధతులు తొలగించడం, సంస్థానాధీశుల నిరంకుశాధికారాలు రద్దుచేయడం, దానిస్థానే వయోజన వోటింగుమీద యేర్పడ్డ ఫెడరల్ రాజ్యాంగాన్ని స్థాపించడం కర్షక కార్మికజనుల తోడ్పాటుమీదనే జరగాలి.

గత కాలంలో ప్రపంచం అంతటా జరిగిన విప్లవాలకు రైతాంగమే వెన్నెముకగా నిల్చింది అయితే రైతులకు సంబంధించని తరగతులవారు ఈ వుద్యమాలు నడపడంవల్ల అవి సఫలత పొందలేదు, ఒక రష్యన్ విప్లవంమాత్రం స్వయంగా కర్షక కార్మికుల చేతిమీద నడపడంవల్ల చిరకాల శృంఖలాలను తెంచుకోకలిగింది. ఇండియాలో కూడా వెనుకటి ఉద్యమాలు అన్నింటికినీ వెనుక రైతాంగమే పుష్టినిచ్చింది. అయితే ఇంతవరకు నిర్ణయం తేలిపోయే పోరాటం జరగలేదు. ఇటీవల జాతీయ పోరాటంలోను, పట్టణాలలోను, పల్లెటూళ్లలోను, తిండిలేక మాడిపోతూన్న హాళ్లు సహాయ నిరాకరణాది వుద్యమాలలో పాల్గొన్నారు. కాని రైతువర్గాలవారికి చెందిన నాయకులెవరును లేకపోయినందువల్ల వీటి ఫలం రైతులకు దక్కలేదు. సత్యం, అహింస అనేపేర్లతో గాంధిజీ సమయానికి జాతీయశక్తులు చెల్లాచెదరు కావడానికే తోడ్పడ్డాడు. కాంగ్రెస్ నడిపిన పోరాటాలలో కర్షక కార్మిక ప్రయోజనాలే ప్రధానమని ఎప్పుడూ ప్రకటించడంలేదు. పైగా వర్గాలన్నీ సహకారం చూపాలని బోధించారు. జాతీయ ఏకీభావానికిగాను, జమీందార్లపై పోరాటాన్ని మానుకొమ్మని రైతులను కోరారు. సమ్మెలు వద్దని కార్మికులకు చెప్పారు. అయినా దేశం వివిధ ప్రాంతాలలో కర్షక కార్మికుల పోరాటం సాగిస్తూనేవున్నారు. అనేకచోట్ల మంచి బలం చూపినప్పటికీ ఇంకా కట్టుదిట్టంగా నడపవందున సంస్కరణ బుద్ధిగల కాంగ్రెస్ నాయకుల రాజీ పద్ధతులను ఎదుర్కొనవ లాలకుండా వున్నాడు.

కాంగ్రెస్ హైకమాండ్‌వారు రాజీమార్గం అవలంబించబోతున్నట్లు కనపడగానే ఇండియాలోని పీడితవర్గాలన్నీ ముఖ్యంగా కర్షక, కార్మిక వర్గాలు వడివడిగా నిర్మాణం పొందుచున్నాయి. ట్రేడ్ యూనియన్ వుద్యమం బలపడి, జాతీయోద్యమానికి బలంయిస్తున్నది. గత 6 ఏండ్లలో దేశమంతటా కిసాన్ సభలు స్థాపితమైనాయి. నిజమైన వర్గచైతన్యంగల నాయకత్వం ఇప్పుడిపుడే పైకి వస్తున్నది.

కర్షక కార్మికులు తమ వుద్యమాలు బలపరచుకోవడమేగాక కాంగ్రెసు లోనికి వ్యాపించుతున్నారు. ఎందువల్ల కాంగ్రెసు బలిష్టమైన సంయుక్త సామ్యవాద వ్యతిరేక సంస్థగా బలపర్చాలి. అదృష్టవశాత్తు ట్రేడు యూనియన్లు, కిసాన్ సభను ఆర్థికదృష్టికంటే రాజకీయదృష్టిని ఎక్కువ కనబరుస్తున్నవి. మనము నేషనల్ కాంగ్రెసు సంస్కరణ పరులకు బూర్జువా వర్గాలచేతికి వదలిపెట్టలేము. కాంగ్రెసును తమ రక్తమాంసాలతో ఇంతబలమైన దానిని చేసినవారు కర్షక కార్మికులే. ఇంకా యీసంస్థకు ప్రజాస్వామిక సూత్రాలు యిచ్చి ప్రాణప్రతిష్ఠ చేయిడానికి పాటు పడవలసి వున్నది. ఇందుకు మన భాధ్యతలను ఏమరకుండా మనమందరము నడుముకో గలమని నమ్ముతున్నాము.

---

### గురిజాలబ్యాంకికేసు తీర్పు.

పైకేసులో తీర్పు 20 తేదీన గుంటూరు అడిషనల్ శెషన్సు జడ్జిగారు చెప్పారు. 16 గురు ముద్దాయీలను విడుదలచేసి గోపన్న రాజేశ్వరరావు, పాపయ్య సీతారామయ్య గార్లకు శిక్ష విధించారు.

---

## మేనకూరుశ్రీదేవమ్మ స...

### డాక్టరు రాజన్‌గా... బహిరంగపరచు...

నెల్లూరు గవర్నమెంటు ... రోగుల బంధువుల సౌకర్యంకోస... బలరామిరెడ్డిగారు,తనభార్య శ్రీ... గారి పేరట కట్టించిన సత్రం బహిరంగ... 24 తేదీ సాయంత్రం డాక్టరు రాజన్... జరుపబడింది. సభకు జిల్లాబోర్డు ప్రెసి... మున్సిపల్ ఛేర్మను రేబాల సోదరులు, ... ఏజంటు, టి. రామిరెడ్డి యింకను ప్రముఖు...లనేకులు వచ్చియుండిరి.

మిస్. రాజలక్ష్మి ప్రార్థన తరువాత ... డాక్టరు గణపతి అయ్యరుగారు యీసత్రం కట్టబడుటనుగురించి తెలిపిరి. డాక్టరు రాజన్‌గారు ... రుపన్యసిస్తూ యిటువంటి సత్రముల వుపయోగం ఆసుపత్రిలోని డాక్టర్ల నిపుణత్వంమీద ఆధారపడి వుండుననియు, ఇతరప్రదేశాలనుండి వచ్చువారికి చాల సౌకర్యముగ వుండగలదనియు తెలిపిరి. ప్రతిరోగికిని బంధువులు వెంటవుండాలనే కోరిక వుండుననియు, దేదీప్యమానంగా వుండే ఆసుపత్రిలో మరణించుట కంటే కంపుకొట్టు చుండే పూరిగుడిసెలో బంధువులమధ్య చ...టనే రోగికోరుననియు తెలిపిరి. ఇటువంటి సౌకర్యంవలన బంధువులు రోగుల సమీ... వుండి వారికి మనశ్శాంతి కలిగించుటకు ...కాశం వుండగలదనిరి. యికముందు ... ఆసుపత్రులలో యిటువంటి వసతులు క... చడం అవసరమనియు, శ్రీదేవమ్మగారు ... కాలంక్రిందట చనిపోయినా ఆమె జీవకళ ... బిల్డింగులో ప్రతిబింబించుచున్నదనియు తెలి...

ఈసత్రం మున్సిపాలిటీవారికి స్వాధీన...బడినది. మున్సిపాలిటీ తరపున చేర్మెను ... సుబ్బారెడ్డిగారు దీనిని స్వీకరిస్తూ తమ కృ...తను తెలిపిరి.

తరువాత శ్రీతిక్కవరపు రామి... మాట్లాడుచు యీసత్రం అవసరాన్ని మొదట ప్ర...స్తావనకు తెచ్చినది పోయినకలెక్టరు హుమ్యూన్ సాహెబుగారనియు, యీవిషయం తాను బలరామిరెడ్డిగారికి తెలుపగా అంగీకరించిరనియు తెలిపిరి.

—స్వ. వి.

---

★ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహాయార్థం ★

నెల్లూరు క్రొత్త హాలులో ★ తే 30 ది రాత్రి 9-30 గం॥

బళ్ళారి ఆర్ట్‌లవర్స్ లీగువారు బళ్ళారి రాఘవాచారిగారు రచించిన...

* సరిపడని సంగతులు *

అనే తెలుగు సాంఘిక నాటకాన్ని ప్రదర్శింతురు.

భీమసేనరావు (వకీలు) — బి. యస్. ఆర్.

శ్రీధర (వకీలు గుమాస్తా) — టి. రాఘవ...

లీలావతి (వకీలుభార్య) — శ్రీ భానుమతిదేవి.

తార (వకీలు అక్కకూతురు) — శ్రీమతి పద్మావతి.

భాస్కర్ (సాంఘిక సేవకుడు) — జే. దొడ్డన్నగౌడు.

మధురెపిళ్లె (హెడ్‌కానిస్టేబిల్) — టి. యన్. చారి,(అడ్వొకేటు)

కట్నాలు:—5, 3, 2, 1, 0-8-0 స్త్రీలకు 2, 1, 0-8-0

ఇ. యం. గాన్, ఐ. సి. యస్, (జిల్లాకలెక్టరు) ప్రెసిడెంటు.

రా॥ సా॥ సి. సుబ్బయ్యశెట్టి, గౌరవ ...


1939
సంవత్సరానికి
ఉత్తమోత్తమమని
మద్రాస్ ఫిలిం
నిర్ణయించిన చిత్రం
తెలుగు చిత్రాలకు
శిరోభూషణమని
మద్రాస్ ఫిలిం విమర్శకులు
నిర్ణయించిన చిత్రం
వందే మాతరమ్
ఆ వందేమాతరమ్
నిర్మాతలే తయారుచేసి
సమర్పిస్తున్న మరో
మహనీయ కళాఖండం
సుమంగళి
a B.N. REDDI-RAMNOTH-SEKAR production
1940 లో అగ్ర తాంబూలానికి
ముందంజవేసే ముద్దు చిత్రం
వాహినీవారి సుమంగళి
ఆమెకోసం నిరీక్షించితీరాలి
ఆమెను దర్శించి తీరాలి
MADE AT . . .
NEWTONE STUDIO
VAUHINI·PICTURES·LTD·43·ACHARAPPAN·ST·MADRAS
SEKAR